ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ Regd. A-389.

ఆంధ్రభూమి

ఎడిటర్ గోరా శాస్త్రి

సరికొత్త స్టాకు ఇప్పుడే వచ్చింది
* కాశ్మీరు
* బెంగుళూరు
* పుల్ బాయిలు
* వాష్ ఎన్. వేర్
చీరలు
ఒక సారి వచ్చి చూడండి
అక్బర్ బ్రదర్స్
"సైక్స్ టోరియం"
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోన్: 35418

ఆదర్శమైన అండర్ గ్రౌండ్ ఎయిర్ కండిషన్డ్
ఆల్ప్స్ రెస్టారెంటులో
భోజనం చేయండి
* రుచికరమైన ఇంగ్లీషు-మొగలాయి పదార్థాలు
* ఆహ్లాదం చేకూర్చే చల్లని పానీయాలు
ఆల్పా హోటల్ బిల్డింగ్, స్టేషన్ ఎదుట
సికిందరాబాద్-ఫోన్ : 74211

110631

సంపుటి:3 సంచిక 240 * సికిందరాబాద్ 4-6-1963 మంగళవారం * 6 పేజీలు; 7 నయా పైసలు

వైట్ హౌస్‌లో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు కెన్నెడీ ఘనస్వాగతం

వాషింగ్‌టన్ జూన్ 3 (ఎ పి)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు వైట్ హౌసుకు వచ్చారు. వర్షంలో ప్రెసిడెంట్ కెన్నెడీ హాట్ కూడా ధరించకుండా వెళ్ళి ఆయనకు స్వాగతం చెప్పారు.

సరిగా రాత్రి 9-10 గంటలకు (భారత కాలమానం) రాష్ట్రపతి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వైట్ హౌస్ దక్షిణ లైన్‌పై దిగినది. ప్రెసిడెంట్ కెన్నెడీ వెంటనే హెలికాప్టర్ ముందు ద్వారం వద్దకు వచ్చారు. అంతవరకూ చేతిలో పట్టుకొనివున్న ఫెల్ హాట్‌ను వెంటనున్న సహాయకునికిచ్చి ముందుకు వెళ్ళి రాష్ట్రపతికి స్వాగతంచెప్పారు.

కెన్నెడీవలెనే రాష్ట్రపతి రాధాకృష్ణన్ కూడా సాధారణంగా ధరించే తలపాగా లేకుండానే హెలికాప్టర్ ముందు దిగారు. హెలికాప్టరు రెక్కలు తిరుగు కున్నందువల్ల వస్త్రాన్నాగాలికి పలదగా తెల్లగావున్న ఆయన తల వెంట్రుకలు రెపరెపలాడుతూ ఉన్నాయి.

డాక్టరు రాధాకృష్ణన్ 15 నిమిషాలు ఆలస్యంగా - వైట్ హౌసుకు చేరుకున్నారు వాహనాల్లో ఆలస్యం దటంగా మేఘావృతమై ఉండటం వల్ల డాక్టరు రాధాకృష్ణన్ ప్రయాణానికి అవరోధం ఎర్పడినది.

పరామర్శలు

ఉభయ రాజ్యాధినేతలు కరచాలనం చేసికొని పరామర్శలు చేసుకున్న తరువాత శ్రీ కెన్నెడీ డాక్టరు రాధాకృష్ణన్‌ను వైట్ హౌసు ఉత్తర దిశలో ఉన్న పోర్టుకోలోకి తీసుకువెళ్ళారు అక్కడ సమగ్ర పలకరింపు స్వాగతం అందజేశారు.

రాష్ట్రపతి పల్లవి చేస్తూ తానిక్కడికి వచ్చినందుకు ఎక్కువ కలిగిన కోటు దరించి ఉన్నారు. శ్రీ కెన్నెడీ ముతకరంగ్ సూటు. పై దరించి ఉన్నారు.

దక్షిణ ఫలాలతో జరిగిన అనధికార స్వాగతంలో కెన్నెడీతోపాటు అమెరికా విదేశాంగమంత్రి డీరుస్క్. అమెరికా యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ మాక్సువెల్ టేలర్ పెంటగాన్ సైనిక కార్యదర్శి, వైమానికదళాల సహాయకులు కూడా పాల్గొన్నారు

రాష్ట్రపతి హెలికాప్టర్ రావడానికి కొన్ని నిమిషాల ముందు వైట్ హౌస్ లాన్‌పై మరో హెలికాప్టర్ దిగింది దానిలో ఇండియాలో అమెరికా రాయబారి జాన్ కెన్నెడీ గాల్ బ్రైత్ భారతప్రభుత్వాధికారులబృందం వచ్చారు.

తెరిపిలేకుండా వాన వస్తున్నందున ప్రెసిడెంట్ కార్యక్రమం రద్దుచేశారు.

అధికారులాంతరంలో ఉన్న దారి పొడవునా కెన్నెడీ రాధాకృష్ణన్ ఉత్తర పోర్టికోకు వెళ్ళారు పోర్టికోలో మెట్ల పైన వరదిన ఎర్రతివాచీపై ఉభయ రాజ్యాధినేతలు నిల్చుని ఉండగా రెండుదేశాల జాతీయగీతాలను ఆలపించారు

తర్వాత వారిద్దరూ రాష్ట్రపతి నివాసానికి వెళ్ళారు. కెన్నెడీ మాడా వారిలో అయనవెంట నడిచారు ఎవరూ రెయిన్‌కోట్లు కాని టోపీలుకాని ధరించలేదు

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఇచ్చిన ఘనస్వాగతం ఉభయదేశాల మధ్య సంపూర్ణ సౌకర్యాలు ఉన్నవనడానికి చిహ్నం ఇండియాకు దీర్ఘకాలపైనిక సహాయం యథాప్రకారం ఆర్థిక సహాయం

(మిగతా రేవు పేజీలో)

హెలికాప్టర్‌లో సరాసరి వైట్ హౌస్ చేరిన తొలి విదేశ ప్రముఖుడు

అమెరికాను సందర్శించిన విదేశ ప్రముఖులలో సరాసరిగా వైట్ హౌస్‌లో విమానందిగినతొలి వ్యక్తి అని పేర్కొనుటే ప్రత్యేకత భారత రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు దక్కినది. డాక్టర్ రాధాకృష్ణన్ భారత కాలమానం ప్రకారం రాత్రి 9-10 గంటలకు వైట్ హౌస్ దక్షిణ లాన్‌పై హెలికాప్టర్‌లో దిగారు

ఇదివరకు అమెరికా సందర్శించిన విదేశ ప్రముఖులు విమానంలో వైట్ హౌస్ దగ్గరలో ఉన్న ఆండ్రూస్ వైమానిక స్థావరంలో కాని నేషనల్ పోర్టులోకాని దిగేవారు లేకా వైట్ హౌస్ సమీపంలోఉన్న స్మారక చిహ్నం వరకు హెలికాప్టర్‌లో వెళ్ళేవారు అస్మారక చిహ్నం వైట్ హౌస్ నుండి కొన్ని వందల గజాల దూరంలో ఉన్నది.

భారత రాష్ట్రపతి విషయంలో అయనకు ప్రెసిడెంట్ ఇచ్చే స్వాగత కార్యక్రమమంతా వైట్ హౌస్ లాన్‌లోనే జరిపించడం చక్కగా ఉంటుందనివైట్ హౌస్ అధికారులు భావించారు, ఈ ప్రత్యేకతను చూపి నందుకుభారతఅధికారులు హర్షాన్ని ప్రకటించారు.

రన్వే విందు

రాష్ట్రపతి గౌరవార్థం అమెరికా విదేశాంగశాఖ మంత్రి శ్రీ డీన్ రస్క్ విదేశాంగ శాఖలోని బెంజమిన్ ఫ్రాంక్లిన్ రూమ్‌లో సాయంకాలం రెసిన మధ్యాహ్న భోజనపు విందు దు మందు 80 మంది అతిథులు హాజరైనారు

రాష్ట్రపతి న్యూయార్క్ ఆగమనం

న్యూయార్క్ జూన్ 3 (ఎ పి, రాయిటర్)

ప్రెసిడెంట్ కెన్నెడి ఆహ్వానంపై అమెరికాలో 10 రోజులు పర్యటించే నిమిత్తం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ వర్జినియా రాష్ట్రంలో నిలాంగ్లే విమాన స్థావరానికి వెడుతూ విమానంలో విన్న ఇక్కడకు వచ్చారు

రాష్ట్రపతి న్యూఢిల్లీ నుండి ఏర్ ఇండియా వారి విమానంలో రాత్రి 12-0 గంటలకు (భారత కాలమానం) దేశారు. న్యూయార్క్‌లో భారత కాన్సిల్ జనరల్ శ్రీ యస్. కె రాయ్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు

విమానం పెట్రోలు నింపుకొనే లాంగ్లే విమాన స్థావరానికి తిరి, బయలుదేరే వరకు ఒక గంట సేపు డాక్టర్ రాధాకృష్ణన్ విమానంలోనే గడిపారు

రాష్ట్రపతి మనుమడు అంతరాష్ట్రీయ ద్రవ్యనిధి దక్షిణ ఆసియా విభాగం ప్రధానాధికారి అయిన శ్రీ యం నరసింహన్ ఇండియాలో అమెరికా రాయబారి ప్రొఫెసర్ గాల్ బ్రైత్ శ్రీమతి గాల్ బ్రైత్ విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు వారు రాష్ట్రపతితో కలసి అదే విమానంలో అంగే విమాన స్థావరం వరకు వచ్చినారు

డాక్టర్ రాధాకృష్ణన్ వైట్ హౌస్‌లో ప్రెసిడెంట్ కెన్నెడీని కలవి కొంటారు

అమెరికాలో అధికార పర్యటన జరుపుతున్న తొలి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్.

డెహ్రాడూన్‌లో శ్రీ నెహ్రూ

ఈ నెల 5వ తేదీన ఢిల్లీకి తిరిగిరాక

డెహ్రాడూన్, జూన్ 3 (పి.టి ఐ.)

మూడు రోజుల విశ్రాంతికై ఇక్కడకువచ్చిన ప్రధాని నెహ్రూ శాసనసభ్యులు సమావేశమైన వర్క్స్ రెస్ట్ హౌస్ తోటలో నేటి ఉదయం పచార్లు చేశారు.

శ్రీ నెహ్రూ నిన్నటిరోజు ఆత్మీయ వరమైన ప్రభుత్వశాఖాధికారులను చూసారు ప్రధానితో కలిసివచ్చిన శ్రీమతి ఇందిరా గాంధి నేటిఉదయం ముస్సోరి వెళ్ళి అక్కడ టిబెటన్ పిల్లల పాఠశాల టిబెటన్ కాలనీ కేంద్రం సందర్శించారు.

శ్రీ నెహ్రూ ఈ నెల 5వ తేదీ ఉదయం ఢిల్లీకి తిరిగివెడతారు.

అవినీతి చర్యలకు పాల్పడిన వ్యక్తులు సంస్థలపై చర్యలు

న్యూఢిల్లీ జూన్ 3 (యు యస ఐ) సరుమతి లైసెన్సుల విషయంలో అవినీతి చర్యలకు పాల్పడినందుకు ఆరు గురు సిబ్బంది, వ్యక్తులను బ్లాక్ లిస్ట్ చేశారు

1963 జనవరి మూర్తి మధ్యకాలానికి సంబంధించిన ప్రత్యేక పోలీసులాభ నివేదికల ఈ విషయం తెలిసినది.

వీరుకాక మరో 82 మంది ప్రభుత్వోద్యోగులు, 27 మంది ప్రైవేట్ వ్యక్తులకు జరిమానాలు విధించారు.

ఇందులో 5 జిల్లాలో ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులకు పోర్జరీచేసిన పాస్‌పోర్ట్‌పై వీటుకుకు ప్రయాణం చేసినందుకు మూడేసి నెలల కఠినశిక్షలు విధించారు

ఎవరయ్ డలో కమాండింగ్ ఆఫీసర్ గురించి లక్ష్య గమ ఉద్యోగంలో మంచి ఐ ప్రొఫ్ చేశారు.

పోప్ జాన్ అస్తమయం

వాటికన్ సిటి జూన్ 3 (రాయిటర్)

పోప్ జాన్ నేడు అస్తమించారు, ఆయన వయసు 81 సంవత్సరాలు.

ఉదర కోశంలో వ్రణంతో ఆయన సంవత్సరాలనికైగా బాధపడారు గత శుక్రవారం నుండి వ్యాధి ఎక్కువ పించింది ఆయన జీవించడం కష్టమని వైద్యులు ప్రకటించిన నిమ్మట బాలురోజులపాటు మృత్యువుతో ఆయన తీవ్రతరమైన సంకల్పబలంతో పోరాడి నిన్నటి రాత్రి 7 గంటలకు నేటి రాత్రి శాశ్వతంగా కన్నుమూశారు.

భారత కాలమానం ప్రకారం నేటిరాత్రి 7 గంటల 47 నిముషాలకు ఆయన అనువులు బాసినట్లు అధికార ప్రకటన వెలువడింది.

తనకు అత్యంత ప్రియతమమైన పెంతెకొస్త్ పండుగ అయిన మరుసటి రోజున ఆయన చనిపోయారు.

ఆయన పోప్ పీఠాన్ని పాలించు సంవత్సరాలు పదునెనిమిది అరురోజుల పాటు అలంకరించారు.

పోప్ జాన్ జీవిత సంగ్రహం

"ప్రజలపోప్"గా ప్రసిద్ధి కెక్కిన అంగెలో గియూసెప్పే రాన్సీ కల్లిగారెప్పుడూ పేదో ఒక చిన్నబాడలో మతబోధకుడుగా ఉంటున్నట్టుగా కలలు కంటుంటారని - ఒకసారి స్వయంగా చెప్పారు

1958 అక్టోబర్ 28 వ తేదీన పోప్ జాన్ 23 గా ఎన్నికయే నాటికి ఆయన వయసు 76 సంవత్సరాలు. వరసని స్వీకరించినప్పటికి ఆయనకు పేదలిక్కేతర ప్రజలలో పేరు కోటానిమంది భక్తులవలన చూరగొనేలా ఆయన ప్రవర్తించారు.

పోప్ జాను తన పదవి చేపట్టి పూర్వపు పోప్‌లనుసరించిన సంప్రదాయాన్ని పేడబాడి ఆచారాన్ని ప్రజల్ని కలుసుకోవడానికి వాటికనుమండి బయటికి వస్తూండేవారు.

ఆయన లంబార్డి ప్రాంతపు పొలాల రైతు కుటుంబంలో 1881 వ సంవత్సరం నవంబర్ 25 వ జన్మించారు

రోమ్ విమర్శగా ఉన్నప్పుడు పగలంతా జరుగుతూ ఇంటికి ప్రధాన విందు అన్నిట్లోను పాల్గొంటూ ఉండేవారు ఆయన తన హామీవ్య పద్ధతి ద్వారా రోమ్ ప్రజల హృదయాన్ని చూరగొన్నారు

ఆయన శాంత గోపి పద్మాగ్యం

(మిగతా రేవు పేజీలో)

వచ్చే మూడేళ్ళలో హంగెరితో వాణిజ్యం రెట్టింపు

శ్రీ మనూభాయ్‌షా ఆశాభావం

బుడాపెస్ట్ జూన్ 3 (ఎ. ఎఫ్. పి.)

హంగేరితో భారత వాణిజ్యం వచ్చే మూడేళ్ళలో రెట్టింపుకాగలదని భారత అంతర్జాతీయ వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా తమ ఆశాభావం ప్రకటించారు.

భారత్: హంగేరి దేశాలమధ్య ప్రస్తుతం 9 కోట్ల రూపాయల వాణిజ్యం జరుగుతున్నది. ఈ వాణిజ్యం రు 18 కోట్లవరకూ పెరుగ గలదని శ్రీ మనూభాయ్‌షా ఆశాభావం ప్రకటించినట్లు నేడు ఇక్కడ జరిగిన ప్రకటన వెలువడింది

హంగేరి ఆర్థికనిపుణులతో చర్చలు జరిపిన అనంతరం ఆయన ఈ ప్రకటన చేసినట్లు యం.టి.ఐ. వార్తా సంస్థ పేర్కొన్నది.

నూతన వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి సన్నద్ధమయ్యే నిమిత్తం తాను ఇక్కడకు వచ్చానని ఆయన అన్నారు. ఇరు దేశాలమధ్య గల ప్రస్తుత వాణిజ్య ఒప్పందం వచ్చే డిసెంబరు నెలాఖరులో పూర్తి అవుతుంది. ఈ వాణిజ్య మొత్తాలను దీర్ఘకాలంలో రెట్టింపుచేట్టు ఒప్పందం కుదుర్చుకోవాలని కూడా సంకల్పించారు.

హంగేరి వాణిజ్య మంత్రి వచ్చే అరు రాలు కాలంలో ఇండియా సందర్శిస్తారని కూడా శ్రీ షా తెలిపారు.

ఆ సందర్భంలో పరిస్థితుల రెట్టింపుకు ఒప్పందంపై సంతకాలు చేయవచ్చు గ్లాస్ ఫ్యాక్టరీ, తోళ్ళ ఫ్యాక్టరీ వచ్చాయుకు సంబంధించి పరిశీలనకు ఇండియా కొనుగోళ్ళు చేసేవిషయంపైన అల్యూమినియమ్ పరిశ్రమలో ఇరు దేశాలమధ్య సహకారం విషయంపైన కూడా తాను చర్చలు జరిపినట్లు శ్రీమనూభాయ్‌షా అన్నారు.

అమెరికా, బ్రిటన్, కెనడా ప్రభుత్వాలతో చర్చలు ఫలప్రదం: టి. టి. కె ప్రకటన

న్యూఢిల్లి, జూన్ 3 (పి టి ఐ)

రక్షణ ఆర్థిక వ్యవహారాల సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇక్కడికి చేరుకోగానే విమానాశ్రయంవద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తాను కెనడా అమెరికా. బ్రిటన్ ప్రభుత్వాలతో జరిపిన సంప్రదింపులు సంతృప్తికరంగా సాగాయని "స్థూలంగా ఒక అంగీకారానికి వచ్చామ"ని వివరాలు కార్యమంగా రూపొందించబడగలవని అన్నారు.

వెళ్ళ రక్షణ సామగ్రి దిగుమతులను అరికట్టడానికి దీర్ఘకాలిక సైనిక సహాయం సంపాదించేనిమిత్తం శ్రీ టి. టి. కృష్ణ రాజధానులకు వెళ్ళారు. ఇదిమిత్తంగా ఏ యేఅంశాలపై "స్థూలంగా అంగీకారం" కుదిరిందీ ఆయన వివరించలేదు.

అమెరికా బ్రిటనకు వాపస్సర్టిఫికెట్ నేను "అసంతృప్తితో లేను" అని శ్రీ టి టి కె అన్నారు

పర్యటన ఫలితాన్ని మీరు స్పష్టంగా వివరించి వ్యాఖ్యానిస్తారా? అని ప్రశ్నించగా "తిరిగివెడదాం చెలి వేదిన" అని ఆయన చమత్కరిస్తూ ఫలితాలు తరువాత తెలుస్తాయన్నారు

మీరు వెళ్ళిన దేశాలవారు ప్రస్తుత మిస్తున్న స్వల్ప కాలిక సహాయంకాక దీర్ఘకాలిక సహాయంకూడా చేసారు హామీఇచ్చారా? అని ప్రశ్నించగా పై దేశాలు దురాశ మడుకు వ్యతిరేకంగా మధ్య కాలంలో సహాయాలు చేసుకోవడంలో నిమగ్నులమై ఉన్నాం ఆ ప్రాత నదికపై చర్చలు సాగుతాయని తాను తర్కించినది కాని సమావేశంలో అంగీకరించిన దీర్ఘకాలిక సహాయం కోసమని శ్రీ టి.టి.కె అన్నారు.

మాస్కో వెళ్ళడానికి సంసిద్ధత

తన సహచరులు కోరినట్లయితే మాస్కోకు జూనకు వెళ్ళడానికికూడా తాను సిద్ధమేనని శ్రీ కృష్ణమాచారి అన్నారు సరఫరాశాఖ మంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాతి డిప్యూటీ మంత్రి శ్రీ జగన్నాథరావు పార్లమెంటు సభ్యులు రక్షణ ఆర్థిక సమన్వయశాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం వాణిజ్య పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ యల్. కృష్ణ ప్రిన్సిపల్ హైకమిషనర్ శ్రీ పాల్ గోరి బూత్ పాలెం విమానాశ్రయం వద్ద శ్రీ టి.టి. కృష్ణమాచారికి స్వాగతం చెప్పారు.

జేక్ విదేశాంగ మంత్రితో మనూభాయ్‌షా సమావేశం

ప్రేగ్ జూన్ 3 (రాయిటర్)

భారత ప్రభుత్వం అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్‌షా చెకోస్లేవియా విదేశాంగ మంత్రి వాక్లావ్ డేనిడ్‌ను నేడు కలుసుకున్నారని చెకోస్లేవియా వార్తా సంస్థ చెకెకా తెలియ జేసింది

జెనివాలో జరిగిన గాట్ మహాసభలో పాలొనిన అనంతరం శ్రీ షా అనేక యూరోపియను దేశాలను పర్యటిస్తూ నేడు ఇక్కడికి చేరాడు,

అజిత్ నగర్‌లో తిరిగి అగ్నిప్రమాదం

40ఇళ్లు దగ్ధం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ జూన్ 3

మురికి పేటలలో నివసిస్తున్న వారి కోసం ప్రత్యేకంగా నిర్మించిన అజిత్ నగరంలాని మళ్ళీ ఒకసారి అగ్ని ప్రమాదం సంభవించి 48 ఇళ్లు అగ్నికాహుతి అయినవి ఇదివరకు ఇదే కాలనీలో 220 ఇళ్లు కాలిపోవడం వల్ల మరి 1600 మంది నిరాశ్రయులైనారు

గత శనివారం జరుగు పైరింజను అలస్యంగా రావడం. చాలినంతగా నీరు తగినంతగా మంటలు చలార్చడం దుస్సాధ్యమైపోయింది కాని నిన్నమాత్రం పైరింజను వెంటనే ప్రమాదస్థలానికి చేరుకోవడం వల్ల మంటలనార్చివేయడం సాధ్యమైనది

నిరాశ్రయులకు వెంటనే విలువనిడ కల్పించడానికి మునిసిపాలిటీ వారు 500 రూపాయలు పాకలు నిర్మించడం కోసం తాత్కాలిక సహాయంగా ఇచ్చారు

ప్రమాదం సంభవించిన స్థలానికి కలెక్టరుకూడా వెళ్ళి చూశారు. బాధితులకు ఎలిమిదిబస్తాల బియ్యం సరఫరా చేయడమేగాక ప్రతి కుటుంబానికీ 30 రూపాయలచొప్పున సహాయంగా ఇవ్వాలని కూడా కలెక్టరు ఉత్తర్వు లిచ్చారు.

ఎంతనష్టం కలిగిందీ వివరాలు తెలియలేదు

నేలలో పాతిన బాంబులు తీయడానికే స్పాంగూర్ వచ్చారట

మన ఆక్షేపణను తిరస్కరిస్తూ చైనా సమాధానం

టోక్యో జూన్ 3 (ఎ. వి)

స్పాంగూర్ పదమ్సు ప్రాంతంలో చైనీయులు భారత చైనా సరిహద్దులు అతిక్రమించారంటూ భారత ప్రభుత్వం చేసిన ఆక్షేపణ అశాస్త్రమైనదంటూ కమ్యూనిస్టు చైనా నేడు దానిని తిరస్కరించినది

ఆ ప్రాంతం ఎల్లప్పుడూ చైనా ఆధీనంలోనే ఉన్నదని అందుకు భిన్నంగా భారత ప్రభుత్వం ఆక్షేపణలు తెలిపిన పాటిని ఖండితంగా తిరస్కరించడం జరిగినదని పెకింగ్ రేడియో ప్రకటించినది.

అంతేగాక చినిస దళాలు జూను ఎడుసలి నుండి భారతయుద్ధ భేదీలను తీసుకుపోయేనిమిత్తం భారత రెడ్ క్రాస్ దళం రాయబారికి వీలుగా ఆప్రాంతంలో నేలలో పాతిన ప్రత్యేక పదార్థాలను రోడ్లపై నిర్మించిన అడంకులను తొలగించడానికే అక్కడికి వెళ్లారని ఆరేడియో పేర్కొన్నది.

రక్షణ మంత్రి ఢిల్లీ పయనం

గ్యాంగ్‌టక్, జూన్ 3 (పి టి ఐ) రక్షణమంత్రి శ్రీ వై. బి చవాన్ ఢిల్లి వెళ్ళేనిమిత్తం గ్యాంగ్‌టక్ నుండి ఈ ఉదయం బయలుదేరారు. ఆయన బాగ్‌డోగ్రా మీదుగా ప్రయాణం చేసారు

రక్షణ మంత్రి శ్రీ చవాన్ వెళ్ళిన పతిచోటా జవానులు స్థానిక ప్రజలు ఆయనకు స్వాగతం చెప్పారు.

శ్రీ చవాను ప్రారంభంలో ఇక్కడికి వచ్చినప్పుడు తూర్పుమండలి లెఫ్టినెంట్ జనరల్ కుమార మంగళం కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ అడిషనల్ కార్యదర్శి శ్రీ హెచ్ పి శారిసు ఆయన వెంటఉన్నారు.

సంప్రదింపులకు పాథెట్ లావో నూతన స్థలం సూచించినట్టు నౌవన్నఫౌమా వెల్లడి

వియాంటియాన్ జూన్ 3 (ఎ పి)

లావోస్ మిశ్రమ మంత్రివర్గంలో తటస్థవర్గానికి చెందిన ప్రధాని నౌవన్నఫౌమా పతిత్రాలిలేఖరులతో మాట్లాడుతూ పతిష్ఠంభన పరిష్కారానికి సంప్రదింపులను తిరిగి ప్రారంభించడానికి పాథెట్ లావోవర్గం నూతన స్థలాన్ని సూచించినదని తెలియజేసిందన్నారు,

కమ్యూనిస్టు అనుకూలుడైన పాథెట్ లావో అధినేత ప్రిన్స్ సౌఫానోవాంగ్ తటస్థవర్గం స్వాధీనంలో ఉన్న జార్స్ మైదానంలో ఉభయవర్గాల నాయకులు కలిసి సంప్రదింపులు సాగించాలని సూచించారు

ప్రిన్స్ సౌఫానోవాంగ్ నూతన స్థల ప్రతిపాదనతోపాటు అనేక పరతులు విధించారని మాత్రం ప్రిన్స్ నౌవన్నఫౌమా తెలియజేశారు.

పాథెట్ లావో అధినేతనుండి తనకు వచ్చిన కేబుల్ సందేశాన్ని గురించి అంతకంటే తెలుపడానికి ప్రిన్స్ నౌవన్నఫౌమా నిరాకరించారు

"జార్స్ మైదానంలో పాథెట్ లావో నాయకులను కలుసుకోవడానికి మేం సూత్రప్రాయంగా అంగీకరించాం కాని వాళ్ళు విధించేషరతులకు మాత్రం అంగీకరించబోమని తటస్థ వర్గనాయకులలో రెండవ వ్యక్తి అయిన దెశియాంగ్ శాఖమంత్రి శ్రీ పెంగ్ పోంగ్ సవాను ప్రకటించారు.

పరతులు పరిశీలనలో ఉన్నాయని రేపు వాటికి సమాధానం ఇవ్వడం జరుగుతుందని చెబుతూ ఆ పరతులు లేమిటో ఆయన తెలుప నిరాకరించారు,

తూర్పు పాకిస్తాన్‌లో తుఫాను బాధితులకు రెడ్ క్రాస్ విరాళం

న్యూఢిల్లి జూన్ 3 (పి టి ఐ)

తుఫాను బాధితుల సహాయార్థం ఇండియన్ రెడ్ క్రాస్ పాకిస్తాన్‌కు 10,000 నిలువగల దుస్తులు పొదరసులు ఇవ్వాలని తూర్పు పాకిస్తాను రెడ్ క్రాస్ సంఘానికి సూచించింది.

కోటిరూపాయల రుణానికి కార్పొరేషన్ స్థాయిసంఘ విజ్ఞప్తి

హైదరాబాదు జూన్ 3 (ఎ ఎస్) నగరంలో ప్రైవేటు సంస్థలు అమలు జరిపే పారిశ్రామికాభివృద్ధి పథకాలకు ఇవ్వవలసిన రుణాలకు వడ్డీ లేకుండా ఒక కోటి రూపాయల ఋణం మంజూరు చేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని అర్థించవలసిందిగా కార్పొరేషను సాయి సమాధి వర్గపరిశ్రమ మండలికి సిఫారసు చేసింది

త్రిప్పికొట్టడానికి దక్షిణాఫ్రికా సర్వ సన్నద్ధం

కేప్‌టౌన్ జూన్ 3 (రాయిటర్)

దక్షిణాఫ్రికాపై దాడి జరిపినట్లయితే త్రిప్పికొట్టడానికి 10 వేల మంది దృఢ సంకల్పంగల వ్యక్తులు వెంటనే రంగంలోకి దిగగలరని దక్షిణాఫ్రికా రక్షణ మంత్రి అమెరికా నేడు అన్నారు.

పరాన్ కోటవద్ద మోర విమాన ప్రమాదం: 29 మంది మరణం

న్యూఢిల్లి జూన్ 3 (పి టి ఐ)

పరాన్‌కోట సమీపంలో నేటిమధ్యాహ్నం ఇండియన్ ఎయిర్ లైన్ కార్పొరేషన్ విమానానికి ప్రమాదం సంభవించిన ఫలితంగా 29 మంది మరణించారు.

ఈ డకోటా విమానంలో ఒక పసిబిడ్డతో సహా 25 మంది ప్రయాణం చేస్తున్నారు నలుగురు సిబ్బందితో సహా ప్రయాణికులు యావన్మంది మరణించారు

ఈ విమానం అమృత్‌సర్ నుండి శ్రీ నగర్ వెళ్తుండగ ఈ దుర్ఘటన సంభవించినట్లు ఇండియను ఎయిర్ లైన్స్ కార్పొరేషను ప్రతినిధి తెలిపారు

వాతావరణం కోటకు మళ్ళీ ముదిళలో ఐదు మైళ్ళ దూరాన ఈ ప్రమాదం సంభవించింది. పర్వత రైల్వే స్టేషనుకు ఈ ప్రమాదం సంభవించిన ప్రదేశం అరమైలు దూరంలో ఉన్నది.

కెప్టెను యస్ వి మాధురి కెప్టెను వి. పి అగర్వాలా రేడియో ఆఫీసర్ శ్రీ వి. పి రింగ్వా, స్టెవర్డ్ శ్రీ రవి చందా) వైమానిక సిబ్బందిలో ఉన్నారు.

ఈ కిందివారు విమానంలో ఉన్నారు. కె యల్ ఖన్నా ఆ ఖన్నా భారతీయులు. జె పి. లావర్టి శ్రీమతి లావర్టి, యస్ పి. ఇ. లావర్టి యం జె లావర్టి మాస్టర్ జె జె లావర్టి (ఆ మెరికనులు) ఎస్. దేవస్ (భారతీయుడు) జి మిధిక్, శ్రీమతి మిధిల్ (ఆస్ట్రేలియా) శ్రీమతి పాస్‌వెల్ (కెనడా) కుమారి యల్. మిధిల్, కుమారి జి మిధిల్, కుమారి ఎల్. మిధిల్ (ఆస్ట్రేలియా) కుమారి యం జగజ్జాని (భారత దేశపురాలు) శ్రీమతి కోవియాని. మాస్టర్ పి. కుపియాల్, మాస్టర్ టి కుపియాల్ మాస్టర్ యస్. కాసియాల్ (హాలెండ్) కుమారి పి. హోల్మక్ (అమెరికా) మహేందర్ పాల్ భారతీయుడు; డాక్టరు సిద్ధి శ్రీమాను పి. కౌర్ మాస్టర్ ర్యాపా (భారతీయుడు)

జగజ్జీవనరామ్ సందేశం

అమృతసర్ నుండి శ్రీనగర్ వెళ్తున్న విమానానికి ప్రమాదం సంభవించి తత్ఫలితంగా 29 మంది మరణించినట్లు వార్త ఎంతో విచారం కలిగించినదని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగజ్జీవనరామ్ సందేశం పంపారు, ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు.

బక్షి సంతాపం

పరాన్‌కోట సమీపంలో నేటిమధ్యాహ్నం ప్రమాదం సంభవించడం వల్ల

(మిగతా రేవు పేజీలో)

పంచాంగం

మంగళవారం

4-6-1963

శ్రీ శోభకృతు సంవత్సర జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి ఉదయం 7-50 వరకు పిమ్మట త్రయోదశి రాత్రి 9-5 వరకు పిమ్మట పౌర్ణమి రాత్రి 8-30 మొదలు 5-7 వరకూ త్రయోదశి తిథి

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు నిలవడ ప్రతి మాట తేజి మాట దినములు మంచి సమయము. పెరలు తేజి

రైతులకు:- చెట్టు పాటకు, గట్టు కాగు చేయుటకు పశువులు కొనుటకు మంచిది

మంచినిద్దలు:- ప్రయాణాలకు సినిమా, నాటక కళలకు వ్యాపార వృద్ధికి పెళ్ళిళ్ళు సంబంధించిన పనులకు జాకీ వసూలకు మంచిది దస్తావేజులు సంతకము చేయుట, హామీ బుడుతకు, స్వీకృతులివ్వకు మంచిది కాదు

అదృష్ట సంఖ్యలు:- 8.5.9

ఆంధ్రభూమి

మంగళవారం జూన్ 4, 63

అగ్ని ప్రమాదాలలో బెటుపడిన లోపాలు

అగ్ని ప్రమాదాలు ఒక్కుమ్మడిగా విజృంభిస్తాయి. హైదరాబాదులో, విజయవాడలో, గుంటూరు పరిసరాలలో, నెల్లూరులో — ఎక్కడ విన్నా అగ్నిప్రమాదాలు! ఎండకాలం వచ్చిందనే పరికి ఉష్ణోగ్రతతోపాటు అగ్ని ప్రమాదాలు నియతి తప్పకుండా వచ్చేస్తాయి. క్రమంగా అవి పరిపాటియై అలవాటై ప్రకృతి ప్రసాదించే యీతిబాధలలో భాగంగా వాటిని ప్రజలూ ప్రభుత్వమూ స్వీకరించి నిస్సహాయంగా ఊరుకుంటున్నట్లనిపిస్తుంది కాని కొంచెం శ్రద్ధవహిస్తే, కొంచెం ముందు దృష్టితో పర్యాటలు చేస్తే, చాలా ప్రమాదాలను నివారించవచ్చును; వాటి తీవ్రతను తగ్గించవచ్చును.

ఉదాహరణగా మొన్న హైదరాబాదులోని పనత్‌నగర్ పారిశ్రామిక వాడలో జరిగిన ప్రమాదాన్నే తీసుకోవచ్చును. ఆ సంఘటనవల్ల కోటిరాయి పారిశ్రామిక వాడ పరిసరాలలో ఎక్కడా "ఫైర్ హైడ్రెంట్" — అనగా అగ్నిప్రమాదం జరిగితే అగ్నిమాపకదళ వాహనాలకు నీరు సరఫరా చేసే ప్రత్యేకమైన నీటికుళాయి — లేదట. అక్కడికి రెండున్నర మైళ్ళ దూరంలో ఉన్న తాటిబాగ్‌నుండి ప్రత్యేకంగా నీరు తీసుకురావలసివచ్చిందట. అంతకన్న దారుణమైన అశ్రద్ధ మరొకటి ఊహించలేము. నగరాలలో సాధారణంగా నివాస గృహాల పేటలలోనే బహుళంగా "ఫైర్ హైడ్రెంటు" అవశ్యంగా ఉండాలి అటువంటి ఎన్నో పరిశ్రమలు నెలకొల్పిన పారిశ్రామిక వాడలో ఆ ఏర్పాటు చేయకుండా యిన్నేళ్లు ఉపేక్షించారంటే ఏమనుకోవాలి? పారిశ్రామికయాజమాను లేమి చేస్తున్నట్టు? ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టరేమి చేస్తున్నట్టు?-ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? తీవ్రమైన ప్రమాదం జరిగినప్పుడు గాని లోపం బయటపడలేదు. ఒక మహానగరంలో — విస్తీర్ణమైన పారిశ్రామిక వాడలో — "ఫైర్ హైడ్రెంట్" లేదు!

విజయవాడలోని అజిత్ నగర్ కాలనీ అగ్ని ప్రమాదం అంతకంటె దయనీయంగా హృదయవిదారకంగా ఉంది. నిరుపేదల కాలనీ అది. మురికి పేటల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రెండేళ్ళ క్రితం అప్పటి మునిసిపల్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ ప్రత్యేక కృషివల్ల ఆ కాలనీ నిర్మించబడింది మొన్న అగ్ని అంటుకున్నప్పుడు. ఆ పరమానం అగ్నిమాపకదళానికి అందడానికి కొంత వ్యవధి పట్టిందట; ఎందువలనంటే కాలనీలో టెలిఫోన్ లేదు టెలిఫోన్ అమరడానికి రెండేళ్ళక్రితమే శ్రీ అజిత్‌సింగ్ ఏర్పాట్లు చేసినా — పాటికి అమర్చలేదు! అంతేకాక అక్కడ కూడా నీటి కుళాయి వచ్చింది. వేసవి కాలంలో ఆ కాలనీలో ఎల్లవేళలా ఒక నీటి లారీని మునిసిపాలిటీ ఉంచాలనే ఒడంబడిక ఒకటి మునిసిపాలిటీకి అగ్నిమాపకదళానికి మధ్య ఉంటట. కాని అటువంటి జాగరూకత మునిసిపాలిటీ తీసుకోలేదు తీరా ప్రమాదం వచ్చేవరికి అందరూ నిస్సహాయులైపోయారు. అగ్ని మాపకదళంవారి జలవాహక "ట్యాంకర్" అక్కడికి వెళుతూ వెళుతూ దారిలో కూరుకుపోయిందట. రోడ్ల దుస్థితి అలా ఉంది. ఎన్నిటి కని బాధ పడడం?

నగరాలు పట్టణాలలోని పరిస్థితే యిలాఉంటే. యిక గ్రామీణ ప్రాంతాల సంగతి చెప్పనక్కరలేదు అక్కడ కాగడా పిడే నీరుండదు! అలాంటి చోట్ల అగ్ని ప్రమాదాలు వస్తే — "ఈశ్వరో రక్షతి!"

ఇలాంటి స్థితిని వాస్తవిక జీవనం అనలేము తక్షణ సహాయాన్ని అందించడానికి ఎన్నో అవకాశాలున్న యంత్రయుగంలో ఆ అవకాశాలను వేటిని ఉపయోగించుకోలేక పోతున్నామంటే — లోపం ఎక్కడుంది? పారిశ్రామిక వాడలను నిర్మించినప్పుడు కొంచెం దూరదృష్టి కొంచెం ప్లానింగూ ఉండడానికి అసాధారణ మేధస్సు కిలక్కర్లేదు. అసాధారణమైన అశ్రద్ధ ఉండకుండా ఉంటేచాలు. నగరాలలో, పట్టణాలలో విరివిగా "ఫైర్ హైడ్రెంటు" ఏర్పాటుచేయడం వేనవిశాలంగా కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం — ప్రభుత్వపు కనీస కర్తవ్యం. అంతేకాక నగరాలలో, పట్టణాలలో, — ప్రతి పేటలోనూ "ఫైర్ అలారమ్" సంకేతాలను ఏర్పాటు చేయవచ్చు. వాటికి వేరుగా అగ్నిమాపకదళం కార్యాలయంతో కనెక్షన్ ఉంటుంది. పేటలో అగ్ని ప్రమాదం జరుగగానే — సంకేతాలపైన ఉన్న పెట్టె తలుపుని పగలగొట్టి లోపల చేతి స్విచ్ తిప్పితే — వెంటనే ఫైర్ స్టేషన్‌లో అలారమ్ విని పిస్తుంది. ఎక్కడున్న సంకేతం నుండి అలారమ్ వచ్చిందో తెలుస్తుంది కనుక అక్కడికి వెళ్లి పోవడం మిగతా పనులు చేపట్టడం ప్రారంభించాలి. ఇక మరొక వంక వైపు వార్తా పత్రికలన్నీ టెలిఫోన్ కనెక్షన్ లేదు అని అంటూ వస్తున్నాయి. ఏటేటా అక్కడి ప్రజలకు విధిగావచ్చే యీతిబాధలవి అప్పటికప్పుడు ప్రభుత్వం మేలుకొని ఏదో కొంత సహాయం చేస్తుంది.

ప్రకృతి విశృంభణను మానవుడు అరికట్టలేడు; కాని నియతి ప్రకారం ఏటేటా వచ్చే కష్టాల నుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం కొన్ని ఏర్పాట్లు ముందే చేయవచ్చును. అలాంటి ప్రయత్నం యింతవరకూ సక్రమంగా జరగకపోవడం శోచనీయం. అస్సామ్ బీహార్ మొదలైన రాష్ట్రాలలో వరద బాధితులకు సత్వర సహాయాన్నందించే సందర్భం దీర్ఘకాలికగా ఏర్పాటుచేయడం అవసరం.

వినియోగదారుల సహకారసంఘాలు

మద్రాస్, మహారాష్ట్రాల ముందజ

మ్యాథిల్ (జూన్ 3 పి.టి.ఐ) పారిశ్రామిక వినియోగదారుల సహకార సంఘాలు అన్ని రాష్ట్రాలలోను క్రమాభివృద్ధి చెందాయి

వీటి సంఖ్య 1957-58 లో 6 481 నుండి 1961-62 వరకు 7 281 వరకు వృద్ధి అయినాయి. మహారాష్ట్రలో 1,146 స్టోరులు కలిగివుంది మద్రాసులో 982 స్టోరులు ఉన్నవి. ఈ రెండు రాష్ట్రాలలోను మొత్తంమీద ఎక్కువ సంఖ్యగల స్టోరులు ఏర్పడివున్నవి.

మ్యాథిల్లలో లభ్యమైన పట్టికలనుబట్టి అన్ని సోరులలోను కలిపి సభ్యత్వ సంఖ్య 109 లక్షలు వుండ వి తెలుస్తుంది. అస్సాం మహారాష్ట్ర మైసూరు ఉత్తర ప్రదేశ్‌లలో, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక లక్షమంది సభ్యులు ఉన్నారు ఒక్క మద్రాసు రాష్ట్రంలోనే మూడు లక్షలకు పైబడి సభ్యులు ఉన్నారు

ఈ సంస్థలపై పెట్టుబడి యీ కాలంలో రు 2018కోట్లనుండి రు 2065 కోట్ల వరకు వృద్ధి అయింది,

మహారాష్ట్రలో, రు 68 14 లక్షలు మొత్తపు షేర్ల పెట్టుబడిలో అయిదవ భాగంవుంది.

ఈ సంస్థలపై పెట్టుబడి ధనం యీ కాలంలో రు 7.12 కోట్లనుండి రు2.20 కోటువరకు వృద్ధిఅయింది. మహారాష్ట్ర మద్రాసు రాష్ట్రాలలో పెట్టుబడి ధనం ఒక్కొక్కకోటిరూపాయలను మించింది మద్రాసు రాష్ట్రంలోని రు 3.18కోట్లు పెట్టుబడి మొత్తం పెట్టుబడిలోమూడవ భాగంవుంది.

సహకార సోరులలో వినియోగదారుల వస్తువుల విక్రయం యీ కాలంలో రు 236 కోట్లనుండి రు 85 కోట్లు పెచిలుకువృద్ధి అయిందిమద్రాస్ రాష్ట్రంలో విక్రయపు మొత్తం గరిష్ఠ స్థానం వహిస్తుంది ఇక్కడి విక్రయపు మొత్తం రు 10కోటు వెనుక మహారాష్ట్రంలో రు 8 కోట్లు వుంటుంది గుజరాత్ మైసూర్ పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో విక్రయపు మొత్తం ఒక్కొక్క రాష్ట్రంలోరు 2 కోట్లు పైచిలుకువుంది ఇనిగాక రమారమి 2,500 ప్రాథమిక మార్కెటింగు సొసైటీలు, గ్రామ పట్టణ ప్రాంతాలలో వినియోగదారుల అవసరవస్తువులు సరఫరా చేస్తున్నవి.

ఇటీవలి కడపటి పట్టికలవల్ల వీటివల్ల జరిగిన విక్రయం సంవత్సరానికి రు 16 కోట్లు మించినదనితెలుస్తూంది. ఈసంస్థలు మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రములలో కేంద్రీకృతమైనవి.

రమారమి 15 000 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు 1960-61 వ సంవత్సరంలో రు 17 కోట్లు విలువగల వినియోగదారుల అవసరవస్తువులు విక్రయించాయి.

ఈ కార్యరంగంలో గుజరాత్ మహారాష్ట్ర పంజాబ్ రాష్ట్రాలు ప్రముఖ స్థానం వహిస్తున్నవి.

వ్యవసాయేతర పరపతి సంఘాలు కూడా 1960-61 సంవత్సరంలో రు 5 కోట్లు వినియోగదారుల అవసరవస్తువులు విక్రయించినాయి ఇవి మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాలలో కేంద్రీకృతమైనవి.

రాజకీయ పర్యావలోకనం

సత్యాన్ని మరుగుపరచడానికి పెకింగ్ పడుతున్న పాట్లు

చైనాలో పరిధవైన కృషికి పరుబడిచిన రంగంలో అయినా సరే ఒక చిన్న విజయం సాధించడం అనేది జరిగిందా ఇక పెకింగ్ దాన్ని "బ్రహ్మాండమైన విజయం" అంటూ ఆకాశానికి ఎత్తేసుంది తాము సాధించిన కార్యక్రమాలను పరిపడడానికి వారి దృష్టిలో ఇది తప్పనిసరి విశేషణం కాలదు

ఎక్కడో ఒకచోట గోధుమలో వియ్యమో కాగా పండిన పెకింగ్ దాన్ని చైనా వ్యవసాయ రంగంలో అపూర్వ ఉత్పత్తిగా పేర్కొంటుంది. కేబుల్ టెలిప్రింటు అటవాళ్ళ జట్టు కాంపిగుపై మిస్సు గెల్చుకొంటే ఇక ఆ విజయం బ్రహ్మాండమైన విజయం పెకింగ్‌లో ప్రజలు ఎవరైనా ప్రముఖులకు స్వాగతం చెప్పడానికి ఏదైనా సభ ఏర్పాటు చేస్తే అది బ్రహ్మాండమైనదే చిందులు తొక్కించి-పసందుగాలు కానిండి ఏ చైనా వారికి బ్రహ్మాండమైనవే

అంతేకాదు పెకింగ్ దృష్టిలో చైనా కమ్యూనిస్టు కమ్యూనిస్టేతర పరిపాలన బలవంతపెట్టి పెట్టాలాలో చేయించుకొడం చైనావారి శాస్త్ర విజ్ఞానం సాధనలు జాబితాలు ఒకేమిట అన్ని బ్రహ్మాండమైనవే!

గత కొంత రోజులుగా ఈ విశేషాన్ని మరో గ్రామ అంశానికి కూడా మొదలుపెట్టారు ఇటీవల చైనా ఆధ్యక్షుడు లియోషీచోటి ఇండోనేషియా, ఉత్తర వియత్‌నామ్‌లు సందర్శించారు. అదే మూడవ అంశం

దానిమీద ప్రచారం ప్రారంభించారు ఈ మధ్యనే ఆసియా దేశాలలో చైనా అధ్యక్షుడు సాధించిన బ్రహ్మాండమైన విజయాలను 650 మిలియన్ల చైనీయులు పరమ ఉత్సాహంతో అభినందిస్తున్నారని పెకింగ్ రేడియో పదేపదే వాగాలాడ్డం ప్రారంభించింది. ఇక మరొక వంక చైనా వార్తా పత్రికలన్నీ లియోషావోచి స్వదేశానికి తిరిగి రావడం తోటే ఈ సోత్రం పరాకాష్ఠలో కృతజ్ఞతలు వారి మనూలు ధోరణిలో అయనగారు చైనా అభివృద్ధికి వర్ణించారు పీపుల్స్‌డెలీ పత్రిక సంపాదకీయంలో ఇలా వ్రాసింది "చైనా అంతర్యాలో చైనాకు పొరుగున ఉన్న మిత్ర దేశాల మధ్య గల ప్రగాఢ మైత్రిని బట్టి చందశీలకు కాదుంగ్ ఉన్నదానికి ఎంత బలం చేకూరిందో వ్యక్తం అవుతోంది వివిధ సాంఘిక వ్యవస్థలుగల వివిధ దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పుతోడానికి ఈ సిద్ధాంతాలను చైనా ప్రభుత్వం విస్తారంగా తీసుకొంటూ వచ్చింది. చైనా సాధించిన విజయాలను గురించి ఇంకా వర్ణిస్తూ ఈ సంపాదకీయం ముగిసింది

ప్రేమ్ భాటియా

దక్షిణంలో చైనా వ్యాపారులు పూర్వం నుంచీ బర్మా కంబోడియా ఇండోనేషియా, ఉత్తర వియత్‌నామ్ వ్యాపారులతో కలిసి స్నేహాభివృద్ధికి పనిచేస్తూ శాంతి పరిరక్షణకూ మానవ జాతి పురోభివృద్ధికి పాటుపడుతూ వచ్చారని చెప్పింది

ఈ వాక్యాలు దేశాలలో లియోషావోచీ జరిపిన పర్యటనల ముఖ్యంగా సాధించిన ఘన విజయాలు అని చైనా పెకింగ్ రేడియో పదేపదే ప్రచారం చేసింది

కాని ఈ యన సగారి పొరుగు దేశాల పర్యటన పరమార్థం బ్రహ్మాండమైదో వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే తెలుస్తుంది వీరి పర్యటన మూలంగా ఇండోనేషియాలో కలిగిన సహృద్భావం ఎంతో కాలం నిలవలేదని ఇప్పటికే జకార్తా నుంచి అయన వెళ్లి వెళ్ళడంతోటే కాదుంగ్ లొంగోలో ఇలా ఇతర ప్రదేశాలలో చైనా వ్యతిరేక ప్రదర్శనలు, కలహాలు తలెత్తుతాయి చాలా రోజులదాకా చైనా ప్రభుత్వం ఈ నిప్పు మన నోరు మెదపలేదు కాని కిలోలు అల్లరులు అణగలేదు చైనావారి పక్షాన వాళ్ళకు దురాక్రమణలకు ఇలా ఎక్కువగా పనికలిగి ది సత్యాన్ని మరుగుపరచడానికి ఇక వీలవాదని తేలిన తర్వాత జకార్తాలోని చైనా రాయబారి జిల్లా ప్రతి అదరేయడానికి ఇండోనేషియా దేశాంగ మంత్రిని పంపించారు

ఇలా చైనా వారిపై ఇండోనేషియా ప్రజలకు ఎందుకు కోపం వచ్చిందో చైనాలో ప్రజలకు చాలా రోజుల దాకా తెలియనియ్యలేదు పెకింగ్ ప్రభుత్వం కాని పత్రికలు ఎంతో కాలం దాగలేదు చివరకు ఇండోనేషియాలో జరుగుతున్న అల్లరిని గురించి ఇతర పత్రికలను గురించీ చైనా ప్రజలకు తెలిసి పోయింది కాని "మహా బ్రహ్మాండాన్ని గురించిన ప్రచారం ఇలా పొగుతూ చేస్తుంది పెకింగ్ ప్రచారాంశం కాంగ్ అనాలి "లియోషావోచీ"నుపాళ్ళయిన్ని పిల్చిచోటల్లా "శాంతి స్నేహం వెదజల్లే శాంతి దూతగా అభివర్ణిస్తూనే ఉన్నది

శాంతి సామరస్యాలను వ్యాప్తి చెయ్యడమే కాకుండా లియోషావోచీ తాము సందర్శించిన ప్రాంతాలలో కమ్యూనిస్టు పద్ధతులలో తప్పనిసరి దోరణులను సవరించారట కూడానూ. లియోషావోచీ ఉత్తర వియత్‌నామ్ పోలోబిమినేలు సంయుక్త ప్రకటనను పీపుల్స్‌డెలీ పత్రిక ఒక గొప్ప విజయాత్మక ప్రాముఖ్యతగల పత్రంగా పేర్కొన్నది. పెకింగ్ దృష్టిలో ఉత్తర "సంక్రాంతిమల లెనిలిజం" అన్నదాన్ని తరరక్షించడానికి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాలకు సిద్ధపడు

(మిగతా 7వ పేజీలో)

వెనుకబడిన వర్గాల అభివృద్ధికి సంఘటిత కృషి

శ్రీ గౌతులచ్చన్న ఉద్బోధ

(ఆంధ్రభూమి విలేఖరి)

తాడేపల్లిగూడెం, జూన్ 3

వెనుకబడిన జాతుల ప్రజల అభివృద్ధి యిరుగల పాపభూతి పొరాగ్రమువల్ల సాధ్యమౌతుంది కాని తీర్మానములవల్ల రాజీనామాలవల్ల అభివృద్ధి చేయరాదని మొన్నటిదినం పశ్చిమ గోదావరి జిల్లా వెనుకబడిన జాతుల కార్మిక సంఘ వేళంలో ఉపన్యసించారు శ్రీ గౌతులచ్చన్న ఎ.ఎల్.ఎ. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షులు అన్నారు.

వెనుకబడిన జాతులకు చెందిన విద్యావంతులు ధనికులు తమ జాతి ప్రజల అభివృద్ధికై సమైక్యతతో కృషిచేయాలని అన్నారు ఉద్బోధించారు

మతము అంతర్జాతీయము అనే విషయాలు పరుత్పాదకాలలోను రిజిష్టరులోను జరాభానములో ప్రత్యేకంగా నమోదుచేసి తొలగించాలని ఇండియా ప్రభుత్వము రాష్ట్రపభుత్వాలకు ఆదేశించింది. ఒక్క తొలగాయి రాష్ట్రము యీ సూచనను పాటించింది ఇతర రాష్ట్రాలు దీనికి సమ్మతించలేదు అన్నట్టు ముఖ్యమంత్రి శ్రీ డి సంజీవయ్య ఈ సూచనను తోసిపుచ్చారు. అందరికీ ఆశ్చర్యం కలిగేటట్టుగా ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యీ సూచనను తీ.ఏ.ఎస్; నెం 2956 విద్యాశాఖ 29-9-1962 వ్యాపారమినహాయింపులు తొలగించారు. ఈజిల్లా సూచనలు పాఠశాలలలోగాక విద్యాశాఖలో తమను పరిచారు. అందువల్ల వెనుకబడిన జాతుల ప్రజలకు సాంఘిక విద్యారంగములలో, అభివృద్ధిస్థాయిలో ఉంది ఇవ్వకుండ ప్రోమోషనులు ఉద్యోగ పర్యవేక్షణలు ఉన్నవి విద్యాకరగతుల పర్యవేక్షణలు విదేశ స్కాలర్ షిప్పులు కొందరు బ్రాహ్మణేతర అభివృద్ధి జాతులు వారికి లభ్యంకుడుతుంది

కలెక్టర్ కమిషనర్ నివేదిక వారకు వెచ్చించిన దనము జరిగిన కార్యాయనమును గురించి ప్రస్తావిస్తూ, ఇప్పుడు ఆదేశిక బుట్ట దాఖలైందన్నారు అయిన ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించారు. రాజ్యాంగ చట్టమునందు వెనుకబడిన జాతుల ప్రజలకు యిచ్చిన హామీలు విద్యారక్షణల పాటించనందుకు అయిన ప్రభుత్వాన్ని విమర్శించారు.

వెనుకబడిన జాతుల ప్రజలకు, మరో మాదుల నిందిస్తూ వారికి మీరేయించుటలు పర్వరవటంవల్ల పరిపాలనాయం క్రాంగం బలహీన మౌతూందనే ప్రచారం అర్థరహితమైంది

వెనుకబడిన జాతుల ప్రజలకు యిచ్చిన రిజర్వేషన్లు సందర్భంలో మద్రాసు హైకోర్టులో దాఖలైన ఒక రిట్ దరఖాస్తుని గురించి శ్రీ గౌతులచ్చన్న ప్రస్తావిస్తూ అప్పుడు ఉమ్మడి రాష్ట్ర హోంమంత్రి శ్రీ పి. రాజగోపాలాచారి తీసుకున్న చర్యను వివరించారు

శ్రీ సత్యనారాయణసింగ్ వేళానికి అధ్యక్షత వహించారు తాడేపల్లి గూడెం జిల్లాలో వర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ గంటి రామారావు శ్రీ గౌతులచ్చన్నకు విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ గోల్డ్ కంట్రోల్ ఉత్తరువు రద్దు చేయించటానికి కృషిచేయాలని అభ్యర్థించారు.

గోల్డు కంట్రోల్ ఉత్తరువు మధ్యతరగతి వ్యవసాయ ప్రజలకు వస్త్రం కలిగిమాందని శ్రీ లచ్చన్న వ్యాఖ్యానించారు. ఈ ఉత్తర్వుయొక్క పర్యవసానం వస్త్రవ్యాపారులకేగాక మధ్యతరగతి ప్రజలకు కూడా వ్యవసాయదారులకు నష్టదాయకమైనదని శ్రీ లచ్చన్న అన్నారు

ప్రజాజీవనంలో వ్యాపించిన అరాచకత్వ ప్రక్రియ శ్రీ ఎమ్ వి.జి.పి.రెడ్డి కారకులుగా ఉన్నారని శ్రీ కొన్నుల సత్యనారాయణ (పలూరు) విమర్శించారు

పెంటపాడు మండల్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దంగా వెంకటరావు పై అధికారులకు అసమ్మతిని ప్రకటించటానికి తమ పదవికి రాజీనామా చేసామని చెప్పారు.

తీర్మానములు

ప్రభుత్వం గోల్డ్ కంట్రోల్ ఉత్తరువును రద్దుచేయాలి కాకినాడ ఉప ఖాంతి చర్యగా ప్రతిపాదించిన కాయువకు మద్రాసులోవలెనే 800లు యిచ్చాలి రాష్ట్ర పరిపాలనం జి.ఓ 2956 మరద్దు పరచాలి కేంద్ర రాష్ట్ర పభుత్వాలు వెనుకబడిన జాతుల ప్రజలకు మరిన్ని ప్రత్యేక సౌకర్యములు కలిగించాలి.

శ్రీ మాదిశ్యాలరావు కన్వీనరుగా 14 మంది సభ్యులుగల ప్రచార పత్రికమిటీ ఏర్పరిచారు.

పి.యస్.పి., సోషలిస్టు పార్టీల విలీనీకరణకు కృషి కొనసాగింపు

లక్నో మహాసభ నిర్ణయం

లక్నో, జూన్ 2 (పి.టి.ఐ)

నేడు ఇక్కడ ముగిసిన అఖిలభారత సోషలిస్టు లక్నో మహాసభల సమ్మేళనంలో ప్రజాసోషలిస్టు సోషలిస్టు పార్టీ కార్యకర్తలు సోషలిస్టు అభ్యర్థాన్ని కలిపి రెండు పార్టీల విలీనీకరణకు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని ఆ పార్టీల కార్యకర్తలకు విజ్ఞప్తి చేయటం జరిగింది

పశ్చిమబెంగాల్ రాష్ట్ర విద్యామంత్రి డాక్టర్ పి.సి. ఘోష్ అధ్యక్షత వహించిన పై మహాసభలకు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి మూడు వందల మంది ప్రతినిధులు హాజరైనారు

ప్రజాసోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీల సమైక్యతకు గాంధేయులు, ప్రజాస్వామ్య సోషలిజంలో విశ్వాసం ఉన్న అన్ని పక్షాల వారిని ఏకీకరించేందుకు సంప్రదింపులు జరపటానికి కార్యక్రమం కలుగచేయమని పిలుపునిచ్చారు కార్యదర్శి పి. పి. ఘోష్‌లను డాక్టర్ పి. పి. ఘోష్‌లను సమావేశం అభ్యర్థించింది. ఈ సంప్రదింపుల పాదనకై డాక్టర్ రామ మనోహర్ లోహియా శ్రీ అశోక్ మెహతా కూడా చర్చలు జరపవలెనని కూడా మహాసభ కోరింది.

ప్రజాస్వామ్య సోషలిజం శక్తుల ఏకీకరణం జరుగుతూగా జరగాలని మహాసభ అభిప్రాయపడింది ఉభయ పార్టీల విలీనీకరణం జరిగిన అనంతరం సోషలిజం జాతీయ మహాసభ ఆమోదం పొందేలాగా సిద్ధాంతాలు కార్యక్రమాలకు సంబంధించిన ఒక సుపాయిదాను సిద్ధం చేయవలసినదిగా ప్రఖ్యాత సోషలిస్టులతో ఒక సంఘాన్ని నెలకొల్పాలని కూడా మహాసభ సూచించింది

వీరోను ఉన్నత రాష్ట్రాల కార్యవర్గాలలో ఉన్న ఉభయ పార్టీల సభ్యులు ఉమ్మడిగా పనిచేయాలని కూడా మహాసభ విజ్ఞప్తి చేసింది.

వర్తమాన దేశాలకు బ్రిటిష్ వైద్యసహాయం

లండన్, జూన్ 3

వర్తమాన దేశాలకు వైద్యసహాయ కార్యక్రమంలో భాగంగా ఏలాంటి సంఘమును బ్రిటిష్ ప్రభుత్వము ఏర్పాటు చేసినది పాంతీక సహకార కార్యక్రమంలో భాగంగా వైద్యం విషయంలో విదేశాలకు అవసరమైన సహాయ కార్యక్రమాలను తగు సమయాలలో సిబ్బందులకు సంబంధించి తగు సలహాలు ఇస్తూంది ఈ సంఘం ఈ సంఘం అధ్యక్షుడుగా వ్యవహరించడానికి బ్రిటిష్ వైద్య విభాగపు డైరక్టర్ పోర్టర్ అంగీకరించినారు.

(రేపు శాలం తరువాయి)

కల్పించడానికి ఉపయోగించే ఉత్తమ సాధనం.

బర్మా కంబోడియా, ఇండోనేషియా ఉత్తర వియత్నామ్‌లలో పర్యటనల మూలంగా లియోషావోచీ సాధించిన బహ్మాండమైన విజయాలను గురించి పెకింగ్ నిర్విరామంగా ప్రచారం సాగిస్తున్న సమయంలో మాస్కోలో శ్రీ కృష్ణేవ్ కొన్ని అంశాలను గురించి పస్తావించటం జరిగింది ఈసంగతి చైనా గుర్తించకతప్పలేదు

క్యూబా ప్రధాని డాక్టర్ కాస్ట్రో స్వాగతం ఇచ్చేందుకు క్రెమ్లిన్ ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ శ్రీ కృష్ణేవ్ ఇలా అన్నారు: విప్లవానికి యుద్ధం అవసరమని ఎవరైనా అంటే అది పొరపాటు యుద్ధసమయంలో చనిపోయేది ఎక్కువగా కార్మిక కర్షకులకు చెందిన ప్రజలే విప్లవానికి మద్దతు కల్పించడానికి యుద్ధం తప్పనిసరిగా అవసరం అనే వాదాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ కృష్ణేవ్ అది పంచి ప్రలాపం అర్థరహితం అన్నారు దీనికి మార్క్సిజమ్ లెనినిజమ్‌కూ సామ్యం కుదరదు" అని కూడా ఉద్ఘాటించారు

కమ్యూనిస్టు సిద్ధాంతాలపై వ్యాఖ్యానం చెప్పడంతో అయితేనేమి ఆచరణలో పాటించడంతో అయితేనేమి సమస్య ఒక్కటిగానే అర్థమౌతూంది అయితేనేమి అటో ఇటో తేల్చి "తు దిమాట"

(మిగతా 4వ పేజీలో)

తూర్పు బెంగాల్‌కు విపత్తు

తూర్పు పాకిస్తాన్ చిట్టగాంగ్ జిల్లాలో తుఫాను బీభత్సం

హృదయ విదారకంగా ఉంది. అది సాధారణమైన తుఫాను కాదు కేవలం జలప్రళయమా అనిపిస్తున్నది. చనిపోయినవారి సంఖ్య యివ్వటికి పదివేలు అని అంచనా వేస్తున్నారు. ఉధృతం తగ్గి వివరాలు తెలిసేవరికి సంఖ్య యింకా పెరగవచ్చు. మూడు లక్షలమంది ప్రజలు నిరాశ్రయులైనారట. నష్ట భయాలు మేడలు, మిద్దెలు- సమ సమూ వేలమట్టమైనాయి. కోట్లకొలదీ రూపాయల సంపద- మానవుడు తన చేతులతో కష్టించి సృష్టించినది-సర్వనాశనమైంది.

మహా విపత్తుల సమయంలో రాజకీయాలు లేవనికి జ్ఞాపకం వస్తాయి? నిన్న మొన్నటివరకూ తూర్పు బెంగాల్ భారతదేశ శరీరంలో భాగం. అక్కడి ప్రజలనూ యిక్కడి ప్రజలనూ రాజకీయాలు విభజిస్తున్నాయి. గాని మానవత్వ విభజి చడం లేకుండా! తూర్పు పాకిస్తానీయులకు అంతటి విపత్తు సంభవించిందంటే భారతీయుల హృదయాలు కూడా ఖేదపడితాయి నిఖిల ప్రపంచమూ సానుభూతి చూపి యదార్థకి పహాయం చేయడానికి యత్నిస్తుంది

తుఫాను బీభత్సపు జాడి తూర్పు బెంగాల్ కే కాక. అస్సామ్ అనుకుని ఉన్న కేంద్రపాలిత భారతీయప్రాంతం త్రిపురాకు కూడా తగిలింది పదినుంది మరణించారు నలభై వేలమంది నిరాశ్రయులైనారు అగ్ని దేవుడి తరువాత వరుణ దేవుడు విజృంభిస్తాడు బ్రహ్మ పుత్రానది వరదలు ప్రారంభమైనాయి. అస్సామ్‌లో డిబ్రూగర్ పాంతం వరదనీటితో నిండి పోతున్నదని వార్తలు వస్తున్నాయి. ఏటేటా అక్కడి ప్రజలకు విధిగావచ్చే యీతిబాధలవి అప్పటికప్పుడు ప్రభుత్వం మేలుకొని ఏదో కొంత సహాయం చేస్తుంది.

ప్రకృతి విశృంభణను మానవుడు అరికట్టలేడు; కాని నియతి ప్రకారం ఏటేటా వచ్చే కష్టాల నుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం కొన్ని ఏర్పాట్లు ముందే చేయవచ్చును. అలాంటి ప్రయత్నం యింతవరకూ సక్రమంగా జరగకపోవడం శోచనీయం. అస్సామ్ బీహార్ మొదలైన రాష్ట్రాలలో వరద బాధితులకు సత్వర సహాయాన్నందించే సందర్భం దీర్ఘకాలికగా ఏర్పాటుచేయడం అవసరం.

వివిధ వార్తలు

పైళ్ళిళ్ళుకాని, పనిమీలకుకాని, నాటకాలకాని, లేదా మరో కార్యక్రమం దేనికైనాకాని వచ్చే ప్రత్యేక సమూహంలో ఎక్కువకెక్కువ పిల్లలే ఉంటారు. స్త్రీలు ఎక్కువగా వచ్చే కార్యక్రమం సినిమా ఇతరుల పదితలు పిల్లలు తప్పరు. అయితే ఆ అన్ని కార్యక్రమాలలో వారికి అభిరుచి ఉండి వస్తున్నారు అంటే అదేమి ఉండదు ఓడి నిముసాలు దాటందే మొదలు పేచీలు ఆరంభిస్తారు పిల్చెరెంట్లంటారు. మంచినీళ్ళంటారు ఇక ఇంటికి పోదాంలని అడుగుతూనే ఉంటారు మొదలు పెడతారు. నేనన్నప్పేది రెండు మూడేళ్ళ పసిపాపలను గురించి కాదు. అంతకు పైబడ్డ వారిని గురించే వేదికమీద తెరమీద ఎవరెవరో పెద్దవాళ్ళు ఎంతెంత గొప్పగా నటిస్తే మాత్రమేం పిల్లలేం పడుతుంది? మహా అయితే అందులో ఏ చిన్నపిల్ల పాత్రో వచ్చినప్పుడుమాత్రం కాస్త తలపైకెత్తి చూస్తారు.

ఇక కొందరు బుద్ధిమంతులు చూద్దామని ప్రయత్నించి ఆ కథ వస్తున్నేళాలు అర్థంకాక, పిల్లవాళ్ళని అదేమిటో అలియలెచ్చేసుని చంపుకుతింటారు. ఈ పిల్లవాళ్ళు ఆ పసిమనుష్యులకు అయాపోయి పగ వగైరాలకు సంబంధించిన ఘట్టాలను గురించి అర్థమయేలాగున చెప్పే సామర్థ్యం లేక విసుక్కుంటారు. దాంతో పిల్లలకు విసుగెత్తుతుంది

పర్వ

విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికి ఎన్.సి.సి అత్యంతావశ్యకం

నగర శిక్షణ శిబిరంలో శ్రీ పి. వి. జి. రాజు ఉద్బోధ

హైదరాబాదు జూన్ 3 పి టి ఐ

భారతదేశపు వైమానిక దళపు ఎన్ సి సి ప్రధాన పదవిలో పదోన్నతి పొందిన ఎయిర్ వైస్ మార్షల్ పి. వి. జి. రాజు నిన్న పాయరాబాదు ఇక్కడ అభిప్రాయపడ్డారు. యువకులకు శిక్షణ ఇవ్వటానికి ఏర్పాటుచేసిన జాతీయ విద్యార్థి సైనికదళం శిక్షణాశిబిరంలో శ్రీ రాజు ప్రసంగించారు.

ఈ అధికారికంగాను మే ఆరవ తేదీన ప్రారంభమై ఒక్క నెల రోజులు పాటు శిక్షణ శిబిరం కొనసాగుతుంది విద్యార్థులలో రాష్ట్రపతి సైనికంగా అన్నారు.

దేశం అత్యవసర పరిస్థితిని దుర్కొన్నవలసిన పరిస్థితి ఉన్నందున విద్యార్థులకు ఎన్ సి సి శిక్షణ చాలా అవసరమేనని శ్రీ రాజు పేర్కొన్నారు. ఏ జాతి అభివృద్ధికైనా అత్యంత ఆవశ్యకమైన క్రమశిక్షణ భావాన్ని విద్యార్థులలో పెంపొందించటానికి వారి దేహారోగ్యపటిమను మెరుగు పరచటానికి కూడా శిక్షణ సహాయపడుతుంది అని ఆయన అన్నారు.

నిర్బంధ ఎన్. సి. సి శిక్షణ పథకాన్ని విజయవంతం చేయటానికి కళాశాలలలోని దళాలయులందరికి ఎన్ సి సి లో చేరవలసిన కర్తవ్యం ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

శిక్షణపొందిన ఎన్ సి సి బోధకులు ఎన్ సి సి శిక్షణ గరపవలసిన గురుతర బాధ్యత స్వీకరించి వారి వారి విధి నిర్వహణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తున్నదని పేర్కొన్నారు.

పాఠశాలలో శ్రీ రాజు శిక్షకులు సంగిన గౌరవ వందన సమర్పణ స్వీకరిస్తూ, దక్కగా విద్యాసం జరిపినందుకు వారిని ఆయన అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్.సి.సి డైరెక్టర్ ఎయిర్ కమాండర్ సి సత్యనారాయణ శిక్షణ శిబిరం గురించి క్లుప్తంగా వివరించారు.

ఈ శిక్షణా శిబిరంలో శిక్షణపొందటానికి గాను రాష్ట్రంలోని ఆంధ్ర ఉస్మానియా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల నుండి రెండు వందల మంది పాల్గొన్నారు. పాఠశాల కళాశాలలలో ఎన్ సి సి బోధకులుగా ఉన్న సైన్యం సిబ్బందిస్థానే తుశిక్షకులు

ఒక పాఠశాలను వెలకొల్పగలరని కూడా ఆయన ప్రకటించారు

ఈ బృందంలో ఆర్ డి హెచ్ రాబర్టుసన్ శ్రీ డబ్ల్యు ఎ ఈస్ట్ శ్రీ ఎ ఎఫ్ బ్యాన్ శ్రీ ఎస్ జె మహేడ్ ఉన్నారు

రైల్వేసిబ్బంది మాఖ్య అధ్యక్షుడుగా తిరిగి శ్రీ వాసవదాఎన్నిక

న్యూఢిల్లీ జూన్ 3 పి టి ఐ

శ్రీ ఎస్ ఆర్ వాసవదా ఇరవై రైల్వేసిబ్బంది జాతీయసమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ ఆర్) అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికైనట్టు ఎన్ ఎఫ్ ఐ ఆర్ నేడు దురదలేని ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ప్రధాన కార్యదర్శిగా పాత మోటు ఖ్యుడు శ్రీ పి పి శర్మ తిరిగి ఎన్నికైనారు

ఎన్నికైన ఇతర కార్యనిర్వాహకులు శ్రీ టి.వి ఆనందన్ (ఉపాధ్యక్షుడు) శ్రీ ఎస్ ఎస్ శుక్లా (కోశాధికారి) శ్రీ కేశవ్ పాచ్ కులపతి (సంయుక్త ప్రధాన కార్యదర్శి) శ్రీ మనోహర్ మెహతా (అంతర్జిల్లాల కార్యదర్శి)

ఎనిమిదిమంది ప్రాంతీయ కార్యదర్శులతోపాటు కార్య నిర్వాహకులుగా 31 మంది ఎన్నికైనట్టుకూడా పై ప్రకటన తెలియజేసింది

ఆస్ట్రేలియాఉన్నిపరిశ్రమ నిపుణుల బృందం ఢిల్లీకి రాక

ఢిల్లీ జూన్ 1 (పి టి ఐ)

దేశంలోని రక్షణ కార్యక్రమాల అవసరాలను తట్టుకోటానికి వీలుగా భారత ఉన్ని పరిశ్రమకు సహకరించటానికి ఆయిదుగురు ఆస్ట్రేలియా ఉన్ని పరిశ్రమ నిపుణులు నిన్న ఇక్కడికి చేరుకున్నారు.

కొలంబో పథకం క్రింద ఆస్ట్రేలియా ప్రభుత్వం పైనిపుణుల బృందాన్ని పంపింది వీరు భారత దేశంలో ఆరు నెలలపాటు ఉంటారు.

ఈ బృందం నాయకుడు శ్రీ ఎం జ్యాన్ మాట్లాడుతూ సైన్యం అవసరాలకు, తివాసీల ఉత్పత్తులకు గాను పదకొండు మిలియన్ పౌండ్లు ప్రభుత్వ ఉన్నిని వినియోగించాలని భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని తెలియజేశారు.

ఉన్ని కత్తిరింపు పరిశ్రమకు సంబంధించిన ఒక పథకాన్ని సిద్ధపరచేందుకు గాను శ్రీ జ్యాన్ గత సంవత్సరం మన దేశానికి వచ్చారు భారత ప్రభుత్వ నావల్ గాడ్ వికసిర్ చరూ నాగోరాలలో నిర్మించవలసిన నాలుగు ఉన్ని కేంద్రాల పరిపాలనా నిర్వహణ పైనిపుణులు స్వీకరిస్తారని శ్రీ జ్యాన్ తెలియజేశారు.

ఉన్ని విభజనలలో కొందరు విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకై రాజస్థాన్ లోని జోధ్‌పూర్ లో పైనిపుణులు

నర్సులకు స్వల్పకాలిక శిక్షణ

హైదరాబాద్ జూన్ 1 (ఎ. ఎన్. ఎస్)

నర్సుల శిక్షణను పూర్తి చేసిన విద్యార్థుల వరుస వేళంలో మొన్న టి దినం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంటు డాక్టర్ రమేష్‌పాయి ఉన్నత నిమ్నా నర్సుల వృత్తిలో శిక్షణను వెలగడించారు పారెన్సైనైటింగేల్ ఆదర్శాన్ని నర్సులందరు ఎల్లప్పుడు స్మృతి పథంలో వుంచుకోవాలని ప్రబోధించారు.

శ్రీమతి ఎల్. కె. రామకృష్ణ అధికారులు స్వాగతం చెప్పారు,

పరీక్షపూర్తి విద్యార్థులు మూడు మాసముల నర్సుల శిక్షణను పూర్తి చేశారని నర్సుల శిక్షణాధ్యక్షురాలు శ్రీ డబ్ల్యు దానయ్య అన్నారు. డాక్టర్ పాయి విద్యార్థులకు సర్టిఫికెట్లు యిచ్చారు

విశ్వవిద్యాలయమహిళల అంతర్జాతీయ సమావేశం

లండన్ జూన్ 1

విశ్వవిద్యాలయ మహిళల అంతర్జాతీయ సమాఖ్య 43వ సమావేశ లండన్‌లోని క్వీన్ విక్టోరియా లో జూలై 5 నుంచి 28 వరకూ జరుగుతుంది బ్రిటన్ ఇండియాతో సహా 40 దేశాల ప్రతినిధులు పాల్గొనుతారు సమావేశాలకు 1919లో పర్యవేక్షణ ఈ సమాఖ్య వివిధ దేశాల మహిళా పట్టభద్రుల మధ్య సద్భావం పెంపొందించడం సమాఖ్య ఆశయము ఈ సంవత్సరం సమాఖ్య అధ్యక్షురాలు మిస్ ఇ పిఫ్ హిల్ ప్రతినిధులకు జూలై 6న బ్రిటిష్ ప్రభుత్వం అధ్యక్షత విందు జరుగుతుంది.

విదేశాంగశాఖ అధికారులతో బ్రిటిష్ హైకమిషనర్ చర్చలు

న్యూఢిల్లీ జూన్ 2 (పి టి ఐ)

బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోర్ బూత్ నేడు విదేశాంగ మంత్రిత్వశాఖలో విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎమ్ జె దేశాయ్ తో సమ్నేళన కార్యదర్శి శ్రీ కె డి గుణదేవియాను కలుసుకొన్నారు

నిన్న పర్యటనకు వెళ్లుటకు కలసి కొన్న బ్రిటిష్ రాయబారి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పర్యటన సందర్భంగా బ్రిటన్‌లో ఉండటానికి గాను త్వరలో అక్కడికి వెడుతున్నారు

పెకింగ్ కుయుక్తులను ఖండిస్తూ బారీ ఎత్తున ప్రచార కార్యక్రమం

భారత రాయబారుల సమావేశం నిర్ణయం

న్యూఢిల్లీ జూన్ 2 (పి టి ఐ)

ఇండియా అగ్నేయాసియా దేశాల మధ్య ఎప్పటికన్నిపుడు పరస్పర అవిశ్వాసాలు అవగాహన, ఆర్థిక తదితర అవసరాల పరిశీలనద్వారా సన్నిహిత సంబంధాలు పెంపొందడానికి కృషి సాగించే ఉద్దేశంతో అక్కడ సమావేశమైన అగ్నేయాసియా దేశాలలోని ఇండియా దౌత్య ప్రతినిధులసభ

ప్రధాని నెహ్రూ, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రైల్వేల మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ఈసమావేశంలో పాల్గొన్నారు

పరిస్థితులు అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని పరిపంచ వ్యవహారాల పట్ల స్వతంత్రవిధానాన్ని ఈ సభ వారు సమర్థించారు

జాతీయ సమైక్యతకు శక్తి సంచలన అభివృద్ధికి తీసుకొంటున్న చర్యలను దౌత్య ప్రతినిధులకు తెలియ జెప్పారు

ఇండియా తటస్థ విధానాన్ని గురించి తీవ్రంగా జరుగుతున్న వ్యక్తిగత ప్రచారాన్ని ఖండించడానికి భారీయెత్తున ప్రచారం సాగించాలని పాక్ – చైనా సమైక్యత ప్రచారాన్నికూడా గట్టిగా ఎదుర్కొనాలని, అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించడం మొదలైన శాస్త్రీయ, సాంకేతిక అంశాలపై సర్వప్రకార సహాయ కార్యక్రమాలు అమలు పరచాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

సమగ్రపాల సరఫరా కేంద్ర కార్యాలయం

బలరామిరెడ్డి తనిఖీ

విజయవాడ జూన్2(పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్ ఆహారధాన్యసహాయ శాఖమంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడు ఇక్కడ పాలసరఫరాకేంద్రం కార్యాలయభవనాలు పాలసరఫరా వ్యాపారుల కొరకు నిర్మిస్తున్న గ్యారేజీలను సందర్శించారు.

రాష్ట్ర పాలసరఫరా కమిషనర్ శ్రీ పి. ప్రభాకరరావు మంత్రికి ఆ ప్రాంతంఅంతటా త్రిప్పి చూపించి పథకానికి సంబంధించిన వివరాలను వివరించారు

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ డి ఎస్. రాజు కూడా అక్కడే ఉన్నారు

విజయవాడ హైదరాబాదు నగరాలకు పాలు సరఫరా చేయటానికి ఉద్దేశించిన సమగ్ర పథకం నిర్మాణానికి మూడున్నర కోటు వ్యయమవుతుంది దీనిని నిర్మాణం పూర్తిగానే రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలు సరఫరా అవుతవి. విజయవాడ హైదరాబాదు నగరాలలో దీన్ని రెండు దశలలో నిర్మిస్తారు.

మొదటి దశ నిర్మాణం పూర్తి కాగానే విజయవాడ కాలు ఇంద్రకీలాద్రి రోజుకు హైదరాబాదుకు 25 10 లీటర్లు నిజయం గుంటూరు ప్రాంతాలకు గాను 25,000 లీటర్లు పాలు సరఫరా అవుతాయి ఇది గాక మరో 75 000 లీటర్ల పాలను శుద్ధపరచి పాలపొడి నెయ్యి వెన్నల ఉత్పత్తికి వినియోగిస్తారు

ఈ కేంద్రం నిర్మాణానికి అయ్యే వ్యయంలో కొంత భాగం అంతర్జాతీయ శిశు సంక్షేమనిధి నుండి లభిస్తుంది మిగిలిన వ్యయంలో 60 వంతులు కేంద్ర ప్రభుత్వం 40 వంతులు రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి

ఉత్పత్తి అయిన పాలలోని ఇరవై శాతం మేరకు తక్కువ ఆదాయం వారాల నారికి సరఫరా చేస్తారు మిగిలినది అస్పత్రులకు ఇతరులకు సరఫరా చేయటం జరుగుతుంది.

వాల్కాట్ కేసులో తీర్పు నేటికి వాయిదా

న్యూఢిల్లీ జూన్ 2 పిటిఐ

అమెరికన్ పౌరుడు డేవిడ్ వాల్కాట్ కేసులో న్యూఢిల్లీ అడిషనల్ మేజిస్ట్రేట్ శ్రీ యస్ యల్ కాకర్ గత శుక్రవారం చెప్పవలసిన తీర్పును వచ్చే మంగళవారం వాటికి వాయిదా వేశారు.

ట్రాన్స్ అట్లాంటిక్ విమానయాన సంస్థ అధ్యక్షుడైన వాల్కాట్ విమానంలోను అశోక్ హోటల్‌లో అతను బసచేసిన గదిలోను దొంగతనంగా రహస్యాలు చేసిన ఆయుధాలను పోలీసులు స్వాధీన పరచుకున్న విషయం పాఠకులకు విదితమే

కొత్త వార్తాచిత్రం

బొంబాయి జూన్3

1961లో భారతదేశంలో విడిచి అయినవత్సరాల తరువాత ఓం ప్రథమంగా భారత ప్రధానమంత్రి శ్రీ నెహ్రూగారు లో జరిపిన పర్యటన కాలాలకు దృశ్యాలు దేశవ్యాప్తంగా రేవువిడుదల కానున్న భారతీయ వార్తాచిత్రంలో చూపిరానున్నవి చాక్టర్ రాధాకృష్ణన్ ఇరానులో అధికారపర్యటన లక్నోలో అధ్యక్షవతినిధిగా 60వ వార్షికోత్సవాలు గుజరాతులోకరంచుపీర్పడిన రాష్ట్రప్రాంతంలో కొన్నిజిల్లాలలో సహాయక కార్యక్రమాలు అవాస్తవాదాదుమంచి హిమాలయ సర్వతారోహకులబృందం ప్రయాణసన్నాహాలు పిలల కొరకు పెజ్ఞానికశాస్త్రంలో అనే పేరుతో కలకత్తాలో నిర్వహించబడిన పరిదర్శనాల జాలుకుదృశ్యాలుకూడా ఈవార్తాచిత్రంలో చేర్చారు.

కొత్త డాక్యుమెంటరీ

"ఒక సదుపాయం" అనే పేరుతో ఫిల్మ్స్‌నాళాలు తీసిన చిన్న డాక్యుమెంటరీ చిత్రం ఈ వెలగిలవ తేదీన దేశవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ చిత్రంద్వారా భారత వైమానిక దళంలో చేరి ఇండియా రక్షణ శ్రేణికి మరింత బలం కూర్చవలసిందిగా యువకులకు పిలుపు ఇవ్వడం జరిగింది.

భారతీయ వైమానిక దళంలో అధ్యయనకు ఇచ్చే శిక్షణ శాలుకు వివిధ అంశాలను ఇందులో చిత్రీకరించారు.

నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రవేశపరీక్ష

న్యూఢిల్లీ జూన్ 2

జాతీయ రక్షణ సంస్థలలో 1964 జూలైలో ప్రారంభమయ్యే కోర్సులో ప్రవేశపెట్టుకోటానికిగాను అభ్యర్థులను ఎన్నుకోటానికై సైన్యం, విమానదళం నౌకాదళం ఈ మూడింటిని కలిపి సమిష్టిగా ఉమ్మడిపరీక్షను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1968 డిశంబరు 27 28 తేదీలలో నిర్వహిస్తుందని రక్షణమంత్రిత్వశాఖ ఈరోజున జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో వెలువడింది ఎన్నిక చేయబడిన కిందాలలో ఆ పరీక్ష జరుగుతుందనిగూడా ప్రకటనలో వుంది.

అభ్యర్థులు అవివాహితులైన పురుషులు అయివుండాలి. మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై వుండాలి అటి పరీక్షకు హాజరైనట్లు లేదా హాజరు కావడానికి ఉద్దేశించినట్టి అభ్యర్థులు పంపే దరఖాస్తులు గూడా యోచించబడుతాయి అయితేవారు 1964 జూన్ 30కు వారు వయస్సు యందు కృతార్థులై నట్టు రుజువు చేయాలి

ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 1947 జనవరి 1కు ముందు గాని 1949 జూలై 1 తర్వాత గానీ జన్మించి వుండరాదు వయసు నిబంధనలు సవరింపరృంలో మా సడలి చబడవు.

దరఖాస్తు ఫారాలను యితర వివరాలను అభ్యర్థులు దగ్గరలో వున్న రిక్రూటింగ్ ఆఫీసునందు సైనిక ఉపసంచాలక కేంద్ర కార్యాలయం లేదా జాతీయ విద్యార్థి సైనికదళ యూనిట్ నుంచి ఉచితంగా పొందవచ్చును

సెక్రటరీ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ధౌలూర్ హౌస్ డి హెచ్ క్యూ పోసాఫీసు న్యూఢిల్లీ 11 నుంచి గూడా ఒక రూపాయి మనియార్డరు చేసి దరఖాస్తు ఫారాలను యితర వివరాలను పొందవచ్చును ఈ డబ్బు ఆ తర్వాత ఫీజు కింద వాపసు చేయ బడుతుంది పోనల్ అర్హత లేదా చెక్కులు లేదా కరెన్సీ నోట్లు సమర్పించబడవు మనియార్డర్ కూపను మీద అభ్యర్థి జాతీయ రక్షణ పరీక్షకు దరఖాస్తు 1968 అని వ్రాయాలి అంతేగాక అతని పేరును పోస్టల్ చిరునామాను వివరాలలో వ్రాయాలి

ఇండియాలో ఉన్న అభ్యర్థులు 1968 జూలై 31లోగా అందేట్లుగాను విదేశాలలో నివసిస్తున్నవారు అండమాన్, నికోబార్ దీవులలో నివసిస్తున్నవారితోసహా 1968 ఆగస్టు 12 లోగా అందేట్లుగాను పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషనుకు పంపాలి.

లిఖిత పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులు సర్వీసెస్ సెలక్షన్ బోర్డు యెదుట ఇంటర్వ్యూకు హాజరు కావలసి వుంటుంది అందుకు ఎన్నికైన అభ్యర్థులు 1964 జూలైలో జాతీయరక్షణ సమితులో ప్రవేశిస్తారు

జాతీయరక్షణ సమితులో ఉచితంగా శిక్షణ యివ్వబడుతుంది కేడెట్ తల్లిదండ్రులు లేదా గార్డియనుయొక్క నెలవారీ ఆదాయం రూ. 300కు మించకుండావుంటే అతనికి ప్రభుత్వం ఆర్థిక సహాయాన్నిగూడా యిస్తుంది.

ఆర్థికాభివృద్ధిలో ప్రతి వ్యక్తికీ భాగస్వామ్యం

దేశ పురోగతికి ప్రధానమని ఛెసర్ బౌల్స్ అభిభాషణ

వాషింగ్టన్ జూన్ 2

తన దేశ అభివృద్ధిలో అందరూ భాగస్వామినవే భావం ప్రతి వ్యక్తిలో కలిగినట్లయితే ఆర్థికాభివృద్ధి కంటే కూడా ప్రధాన విషయం అని కెన్నెడీ బౌల్స్ అన్నారు. శ్రీ బౌల్స్ ప్రస్తుతం కెనెడెటు కెన్నెడికి సలహాదారుగా ఉన్నారు. తమవంతు పాంథిక వర్గగతి లేదనే అభిప్రాయదయం పాదిండ గలిగినా అమెరికా సహాయపు ముఖ్య లక్ష్యం పారద్యం కావడమే అయిన హెచ్చరించారు ఆ ముఖ్య లక్ష్యమేమిటంటే సొంత కాళ్ళమీద నిలబడి తమ పరిస్థితులను రక్షించుకోటానికి తయారుగా ఉండే స్వతంత్ర రాజ్యంగా రూపొందటం అని అన్నారాయన.

"జాతీయ అభ్యుదయంలో ఆర్థిక పరిగతి కీలకమైనదే అయితే ఈ అభివృద్ధి సాధనలో పరస్పరం కలిగే ఫలితం సమిటన్నది అసలు విషయం" అన్నారాయన

పాకిస్తాన్ ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికన్ వ్యవహారాలలో పెంపొందించ కెనెడికి సలహాదారుగా పని చేస్తున్న శ్రీ బౌల్స్ అంతర్జాతీయ అర్థిక పాంథికాభ్యుదయ జాతీయ వార్షిక సమావేశంలో పాల్గొంటూ పై విధంగా అన్నారు ఈ యవ సమావేశం మాసాంతంలో శ్రీ జాన్ కెన్నెడీ గాలి బేర్డ్ సాధ్యే భారత దేశంలో రాయబార పదవి స్వీకరించనున్నారు

"జాతీయాభివృద్ధిలో మాము భాగస్వాములమనే భావం చైతన్యం వ్యాయదృష్టి పథాలలో కలిగించినప్పుడేజాతీయ దృష్టి స్వాతంత్ర్యచ్ఛవారిలో పర్యవుతవి" అన్నారు శ్రీ బౌల్స్ ఇట్టి పాంథిక సహకారాలను సారించకుండా తలవరి ఆదాయాలని పెంచుటలో గలిగిన అదే సత్యమంగా పంపిణీగా వస్తుంది ధనికులకూ పేదలకూ మధ్య అంతరం మరింత పెరుగుతుంది అది రాజకీయ విప్లవానికి దారితీస్తుంది" అన్నారు

అమెరికా సహాయంపొందే దేశాలలో సంస్కరణలు స్వయం సహాయ కృషి ప్రాముఖ్యాన్ని శ్రీ బౌల్స్ పక్కాడుచూచారు. ఈ రంగాలలో ఉత్తమ కృషి చేస్తున్న దేశాలకు అమెరికా సహాయ కార్యక్రమాలలో అధిక ప్రాధాన్యం ఉంటుంది" వారికి ఈ ప్రాధాన్యం ఇవ్వటం ప్రారంభ మైందే అన్నారాయన.

సరిహద్దుల రక్షణకు ప్రభుత్వం అప్రమత్తత

చైనా సేనల సమీకరణ నువిదితమేనని శ్రీచవాన్ ప్రకటన

సరిహద్దులలో చైనీస్ దళాలు కేంద్రీకృతమై ఉన్న విషయం ప్రభుత్వానికి తెలుసునని ప్రభుత్వం అప్రమత్తతో ఉన్నదని రక్షణమంత్రి శ్రీ వై బి చవాన్ నిన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు.

"చైనీయులు విశ్వాసఘాతకులు అందువల్ల ఈ పరిస్థితి ఎప్పుడూ ఉంటుంది వారి ఉద్దేశాలు యేమిటో మనకు తెలియవు" అని శ్రీ చవాన్ అన్నారు.

విదేశాంగమంత్రి పదవి స్వీకరణపట్ల సౌవన్నకు సౌఫానౌవాంగ్ అభినందన

వియంటియాన్ జూన్ 1 [రాయిటర్]

లావోస్ విదేశాంగ మంత్రి పదవి కూడా ప్రధాని సౌవన్న ఫౌమాకు నిరాటంకంగా చేపట్టడంవల్ల ప్రిన్స్ సౌఫానౌవాంగ్ అభినందన తెలిపారు.

దిగుమతి లైసెన్సుల కొరకు దరఖాస్తులు

ఈ నెల 15 వరకు గడువు పొడిగింపు

కలకత్తా జూన్ 1 (పి. టి. ఐ)

పారిశ్రామికాభివృద్ధి శాఖ జారీచేసిన పేరుతప్ప ఇతరులు ఈ సంవత్సరం ఏప్రిల్ – సెప్టెంబర్ మధ్య కాలంలో దిగుమతి లైసెన్సుల కొరకు దరఖాస్తులు పంపుకోవడానికి తుది గడువును మే 15 వ తేదీనుండి జూన్ 15వ తేదీవరకు పొడిగించడమైనది నిర్ణయించినట్టు ఇక్కడ ఇచ్చిన ఇనుము ఉక్కు వ్యవహారాల కంట్రోలర్ జారీచేసిన పత్రికా ప్రకటన పేర్కొంటున్నది.

వరంగల్‌లో బియ్యం ధర పెరుగుదల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వరంగల్ జూన్ 1

వరంగల్ మార్కెట్‌లో బియ్యం ధాన్యం ధరలు ఈ వారంలో వాటుగు రూపాయలు పెరిగాయి.

వన్న బియ్యం క్వింటాల్ ఏ రూపాయలకు దొడు బియ్యం ధర 65 రూపాయలకు కాయధాన్యాలు, ఇతర ఆహార పదార్థాల ధరలు కూడా పెరిగాయి.

మూడు ధర విపరీతంగా పెరిగింది.

బ్రిటన్‌తో చర్చలపై ఉమ్మడి మార్కెట్ దేశాల మధ్య అంగీకారం కుదరని పరిస్థితి

బ్రస్సెల్స్ జూన్ 1 (ఎ ఫ్ పి)

బ్రిటన్‌తో సంప్రదింపులు ప్రారంభించే విషయమై ఎటువంటి అంగీకారానికి రాకుండానే ఆరు రాజ్యాలఉమ్మడి మార్కెట్ మంత్రి మండల సమావేశం నిన్న జాయిదాపడినది,

ఈ అంశం పై వచ్చేమంత్రి మండలి సమావేశంలో తిరిగి చర్చలు జరుగుతాయి.

కాశ్మీర్ చర్చల వైఫల్యమే ఘనవిజయంగా పాక్ వర్గాల ప్రచారం

న్యూఢిల్లీ జూన్ 2

కాశ్మీరును గురించి తత్సంబంధమైన వ్యవహారాలను గురించి పాకిస్తానుతో జరిగిన సంప్రదింపులు విఫలం అయినందుకు చాలామంది నిజంగా విచారిస్తున్నారు. ఐతే పాకిస్తానులో అధికార వర్గాల ధోరణి మాత్రం వారుగావుంది. ఈ వ్యవహారంలో తామేదో విజయం సాధించినట్టు వారు పరిగణిస్తున్నారు వారి ఈ ఆత్మసంతృప్తికి కారణం చింతగానూ కొంత హాస్యాస్పదంగానూ కూడా ఉంది. పాకిస్తాను విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో అంతటివారు ఈ వ్యవహారంపై వ్యాఖ్యానిస్తూ కాశ్మీరు వివాదగ్రస్థమైన వ్యవహారమని భారత దేశం ఎట్టకేలకు అంగీకరించిందని సంతృప్తి వెలిబుచ్చారు. ఇదివరకూ ఈ వ్యవహారంలో మనవైఖరి ఉంటూ వచ్చిన రస్యాన్నంటి మిత్ర దేశాలకి దీనితో శృంగ భంగ మయిందట.

పాకిస్తాన్ వారు చెప్పే కట్టుకథ అలావుంచి ఈ వ్యవహారానికి సంబంధించిన విషయాలు పరిశీలిద్దాం. ఈ సమాలోచనలో భారతప్రభుత్వ ప్రతినిధిగా సర్దార్ స్వరణ్‌సింగ్ చెప్పినట్లుగా అసలు వివాదం అనే పదాన్నే నిర్వచించలేదు. రెండుదేశాలు తమ వైఖరినన్నీ అంశాలను చర్చించేటందుకు సమావేశమైనంత మాత్రంచేత వారిద్దరి మధ్యా వివాదాంశాలు పొడమాపాయన్న అర్థంలేదు అసలు వివాదం ఎక్కడ? కాశ్మీరు భారత దేశంలో చేరిపోయిందన్న అంశం వ్యాయశాస్త్ర సమ్మతమా అన్నదానిలోనా వివాదం లేదు 1947 నుంచి పాకిస్తాన్ వారు ఆక్రమించుకున్న భూభాగం భవిష్యత్తు ఏమిటి? అన్నదే ఇప్పుడు నిజమైన వివాదాంశం ఈ దురాక్రమణ దారులను వెనక్కి గొట్టడానికి మామూలుగా అందరూ అనుసరించే మార్గాన్నే భారతదేశంకూడా అనుసరించక పోవడానికి కారణం ఉభయ దేశాలలోనూ ఈ విషయమై రక్తపాతం జరగడం ఇష్టంలేక.

పాకిస్తానుతో సంబంధబాంధవ్యాలు యథాస్థితిలోకి తెచ్చేందుకు రాయబారాలు నడపడం కూడా అందులో ఇంతకీ అప్పిచేతే పాకిస్తానుతో మన కేవో వివాదం ఉంది–అది పరిష్కరించుకుందామని కాదు రాయబారాలు నడపింది కాశ్మీరు భారతదేశంలో చేరిపోయిందనడంలో సైతికంగా కాని న్యాయశాస్త్ర రీత్యాగాని ఎటి వివాదమూ లేనేలేదు ఈ వ్యవహారం అంతర్జాతీయ వ్యాయస్థానానికి నివేదించడానికి అంగీకరించక పోవడంలో ఆర్థం ఇమిడివుంది – కాశ్మీరు వివాదాస్పద విషయం కాదని కొన్ని ఇతర విషయాలమీద కాని తో జరిగిపోవాలే ఈ వ్యవహారం అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడానికి సమ్మతిస్తామని శ్రీ భుట్టో స్పష్టం చేశారు.

ఈ వ్యవహారంలో విశాదాంశం ఎక్కడ ఉందీ? కాశ్మీరు భారత దేశంలో చేరినట్లు సంతకంచేసిన ఒడంబడికపత్రం ఉంది. ఈ నిర్ణయాన్ని దృఢపరుస్తూ కాశ్మీరు రాజ్యాంగసభ సర్వగ్రీవంగా ఆమోదించిన తీర్మానం ఉంది. ఆ తరువాత మూడు దఫాలుగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు భారతదేశంతో పేర్పరచుకొన్న ఈ రిలేషన్‌షిప్‌ని దృఢపరచి పటిష్టం చేసిన దృష్టాంతం ఉంది. ఇహ వివాదానికి ఆస్కారం ఎక్కడ?

ఇరుగు పొరుగు వారితో అందులోనూ ముఖ్యంగా పాకిస్తానుతో స్నేహ సద్భావాలు పెంపొందితేగాలన్న ఆశాంక భారతదేశంలో అదిమంచే పరిమృటం అవుతూ వస్తూనే వచ్చింది. సింధునదీ జలాల ఒప్పందం మన ప్రధాని శ్రీ నెహ్రూ పాకిస్తాను సందర్శనం భారతప్రభుత్వం అతిథిగా ఢిల్లీ సందర్శించిన పలువురిగా పాకిస్తాన్ అధ్యక్షుడు సీల్డుమార్షల్ అయూబ్ ఖాన్‌కి పదేపదే పంపుతూ వచ్చిన ఆహ్వానాలు. అప్పట్లో పాకిస్తాన్ విద్యాసంస్థలిగా వుండిన శ్రీ అక్సార్ హుసేన్‌తో విరుడు మన ప్రధాని జరిపిన ఇష్టాగోష్టి సమాలోచనలు. దౌత్యవర్గాల ద్వారా నడచిన రాయబారాలు ఇన్నీ భారతదేశం ప్రదర్శించిన సుహృద్భావానికి చిత్తశుద్ధికి నిదర్శనాలు కాక మరేమిటి?

సుదీర్ఘ కాలంపాటు పాకిస్తాన్ ఇటీవల సంప్రదింపులు మొదలు పెట్టేస్తూనే స్పష్టం చేయడం జరిగింది ఈ సమాలోచనలు జరిగినంత మాత్రంచేత ఉభయ ప్రభుత్వాలూ తమ వాదాన్ని వదలుకున్నట్లు కాదని కాశ్మీరు వివాదగ్రస్థ విషయంగా మనం అంగీకరించామని పాకిస్తాను వారు వాదించే పక్షంలో మనమూ అదేపాట పాటవచ్చు పాకిస్తాను జనవాక్యపేక్షణ ప్రస్తావన వదలుకుందని, ఇప్పుడు పాకిస్తానుకి అలా అన్నా లెక్కే ఏమీలేదు స్వదేశంలో ప్రజలకు ప్రాథమిక ప్రజాస్వామిక హక్కులు యివ్వని దేశం ఇతరులకి పాకిస్తాను విదేశాంగమంత్రి పూర్తి ప్రజాస్వామిక హక్కులు కావాలని పిలుపునిచ్చి అడిగగలడు!

ఈ అంశాలన్నీ జతచేసి చూస్తే కాశ్మీరు విషయంలోను తత్సంబంధమైన వ్యవహారాలలోనూ భారతదేశం అనుసరిస్తూ వచ్చిన వాదంలో నొక్కువేమీ లేదు మిక్కుటాలను దిగవాడే ప్రయత్నం అంతేనూ లేదు ఇదంతా పాకిస్తాను వారు ఊహించినట్లు తప్ప మరేమీకాదు పరిస్థితులలోని విషమ పరిస్థితులు ఎదుర్కొనడానికి ఇలా జరిగిన జాగుంటుందని పాకిస్తాను వారు కనే పగటి కలలే అవి.

మద్రాసులో 18మంది కమ్యూనిస్టుల విడుదల

మద్రాసు జూన్ 2 (యు ఎన్ ఐ)

గత అక్టోబర్ లో అమలులోకి వచ్చిన అత్యవసర పరిస్థితి ప్రకటన అనంతరం భారత రక్షణ నిబంధనల క్రింద అరెస్టయిన కొందరు కమ్యూనిస్టులలో మరో 18 మందిని విడుదల చేయటానికి మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది

ఇంకా పదకొండు మంది కమ్యూనిస్టులు నిర్బంధంలో మిగిలి ఉన్నారు

మొదట్లో 107 గురు కమ్యూనిస్టులు నిర్బంధితులయ్యారు. అందులో 97 మంది కాష్ట్రపరిస్థితి త్వరగా జరిపిన విమర్శనల అనంతరం అట్టుఅట్టుగా విడుదల అయ్యారు.

అక్కమాంబ టెక్స్‌టైల్ మిల్లు యాజమాన్యం వైఖరిపై గిరి విమర్శ

హైదరాబాద్ జూన్ 3 (ఎ. యన్ యస్)

పశ్చిమ గోదావరిజిల్లాలోని ఆంధ్రా సూర్యనారాయణ మిల్ టెక్స్‌టైల్ లిమిటెడ్ అక్కమాంబ టెక్స్

నిరంతర అప్రమత్తతే స్వాతంత్ర్య రక్షణకు ఏకైక మార్గం

శ్రీ మొరార్జీదేశాయ్ ఉద్బోధ

బొంబాయి జూను 2 (పి టి ఐ)

భారత దేశంపై చైనా సాగించిన ఘోరమైన దాడి, భారత ప్రజలు తమ స్వాతంత్ర్య పరిరక్షణలో శాశ్వతంగా అప్రమత్తులై అందుకు వలసిన అన్ని త్యాగాలను చేయటానికి ఒక పెద్ద గుణపాఠం బోధించినదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఇక్కడ అభిభాషించారు

బొంబాయిలోని ఆంధ్రేతరప్రాంతంలో బొంబాయి ప్రదేశ్ యునైటెడ్ కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ద్వితీయ యువజన కాంగ్రెస్ శిక్షణా శిబిరానికి శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభోత్సవం జరిపారు. దాదాపు వందమంది పట్టణాల వరకూ ఈ శిక్షణా శిబిరంలో పాల్గొంటున్నారు.

శ్రీ దేశాయ్ ఈ విధంగా అన్నారు: గతంలో చైనీయుల సామ్రాజ్యవాదులకు భారత దేశం శంకించటానికి తగినంత హేతువే మీ కనబడలేదు ఇదివరలో ఎప్పుడూ చైనా మన దేశంపై దాడి జరపలేదు దీనికితోడు అన్ని దేశాలు పరస్పరం సామ్రాజ్యం కలిసిగొట్టు తత్వంతో ఉంటాయని మన దేశం ప్రగాఢంగా విశ్వసిస్తున్నది. ప్రతి దేశమూ మరియొక్క దేశ పట్ల నమ్మకంలేక అభిప్రాయ భేదాలతో ఉన్నప్పటికీ ప్రతి పోటా సంఘర్షణలు మొలక లెత్తుతాయి. భారత దేశం కొన్ని శతాబ్దాలుగా తటస్థ విధానాన్ని పాటించటమే సిద్ధాంతంగా పనిచేస్తూ వచ్చింది ఇది ఒక్కటే "శాశ్వత ప్రయోజనకారియైన ధర్మం" విదేశ విధానంలో ఇది శాస్త్రీయమైనదయితే వంటిదికాదు. కాబట్టే ఈ సిద్ధాంతాన్ని భారత దేశం పనాటికి విడిచిపెట్టజాలదు అని శ్రీ దేశాయ్ స్పష్టం చేశారు.

చైనా ప్రభుత్వం అనిశ్చయనీయమైనదని ఇప్పుడు ఋజువైంది. కాబట్టి తన రక్షణ శక్తులను పటిష్టం చేసుకోటానికి భారత దేశం నిశ్చయించుకున్నది ఇది చాలా వ్యయంతో కూడుకున్నదని ప్రజలందరూ ఈ భారాన్ని వంచు కోవలసి వస్తుందని కూడా శ్రీ దేశాయ్ అయన విజ్ఞప్తి చేశారు.

జాతీయ అత్యవసర పరిస్థితి కొనసాగిస్తూ అవశ్యకతను గురించి అయన ప్రజలనుద్దేశించి ఒక్క పొరుడు ఈ పరిస్థితిలో కూడుకోవలసిన త్యాగాన్ని గురించిన పక్షంలో అత్యవసర పరిస్థితి ప్రకటన విరించిన ఆదనపు అధికారుల అవశ్యకతఉండనే ఉండదు అనిఅన్నారు

జాతీయ శ్రేయస్సుకు విరుద్ధంగా ప్రవర్తించే వ్యక్తుల దృష్ట్యా మాత్రమే ఈ అత్యవసర పరిస్థితి అవసరమవుతుందని అయన పేర్కొన్నారు

కేంద్ర ఆర్థిక మంత్రి విధించిన బంగారం నిబంధన ఉత్తర్వు ఫలితంగా ఏర్పడిన స్వర్ణకారుల దుర్వినియోగాన్ని శ్రీ దేశాయ్ పట్టుకోటం లేదన్న విమర్శకు సమాధానం చెబుతూ కేంద్ర ఉద్యోగులైన లేదా దుస్థితిలో ఉన్న స్వర్ణకారులు ప్రయత్నపట్ల తన దృక్పథాన్ని తరచుగా చాలా చాలాచెడుగా ఉదహరించటం జరుగుతున్నదని ఆరోపించారు స్వర్ణకారులకు కలిగిన దురవస్థపట్ల తమకు శాలాపాపభూతి ఉన్నదని

మద్యనిషేధం ప్రవేశపెట్టటానికి ముందు మద్య వ్యాపారులకు అవసరమైన సహాయం కలుగ జేసిన పద్ధతుల ప్రకారం, స్వర్ణకారులకు కూడా ఉచిత రీతిని సహాయం చెయ్యవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించినట్టు అయన వెల్లడించారు

బంగారం దిగుమతులు ఉత్తర్వులకు లోబడి వచ్చిన పిదప దొంగ బంగారం రవాణా చాలా వరకుతగ్గిపోయిందని శ్రీ దేశాయ్ అన్నారు సమావేశానికి భారత యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ పోద్దడైను అధ్యక్షత వహించారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె షా కూడా హాజరైనారు

పన్ను మదింపు నిమిత్తం ఆదాయ నివేదికలు

1963 జూన్ 30 గడువు తేదీ

న్యూఢిల్లీ జూను 31

పన్ను చెల్లించవలసిన ఆదాయ పన్నే వారందరూ 1962 వ సంవత్సరపు ఆదాయంపన్ను గట్టుంలోని 139 (1) వ సెక్షనులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత ఫారంలో తమ ఆదాయ నివేదికను 1963-64 వ సంవత్సరంలో పన్ను మదింపు నిమిత్తం ఈ సంవత్సరం జూను 30 వ తేదీలోగా ప్రభుత్వానికి అందచెయ్యాలి. ఆదాయంపన్ను ఆఫీసరుకు దరఖాస్తు పెట్టుకొన్నప్పుడు ప్రత్యేక సందర్భాలలో ఆయన ఈ గడువు పొడిగించే అధికారం ఉన్నది సరియైన కారణం లేకుండా అనుమతించిన గడువులోపల తమ ఆదాయ వివరాలను పంపని వ్యక్తులకు ఆదాయం పన్ను చట్టం క్రింద జరిమానా విధించబడుతుంది

ఈ ఆదాయం నివేదిక నిర్ణీత ఫారంలో ఆదాయం పన్ను వ్యవహార శాఖ కార్యాలయం నుండైనా ఉచితంగా తెప్పించుకోవచ్చును.

జాక్సన్‌లో 500మంది నీగ్రోల అరెస్టు

జాక్సన్ మిస్సిసిపి జూను 1 (రాయిటర్)

దక్షిణ ప్రాంతంలోని వర్ణ వివక్షత స్థావరం నుండి ప్రతిఘటన ప్రదర్శనాన్ని ప్రారంభించటానికి నీగ్రోలు ఉద్యుక్తులైనారు. 500మంది పెద్దలు నీగ్రోలు. పిల్లలు అరెస్టు అయినారు.

"మనకు స్వాతంత్ర్యం కావాలి" అని నినాదాలుచేసిన నీగ్రోలు శాంతియుత డిటెన్షన్ స్థానంలో నిన్న నిర్బంధించారు. సిటీపోలీసులకు సహాయంగా సాయుధ హైవే పెట్రోల్ పైనికులు బాష్పవాయుప్రయోగ పరికరాలతో తక్షణదర్శనాలకు సంసిద్ధులైనారు

ఉద్రిక్త పూరితమైన నగరంలో భారీ యెత్తున పోలీసుబలాలు జరుపటానికి సన్నాహాలు జరుగుతున్నాయి

నీగ్రో పౌరహక్కుల ఉద్యమానికి జాక్సన్ ప్రధానస్థానం కావచ్చును ఇక్కడ కిందటనెలలో దౌర్జన్య కాండ పొరంభమైంది

నూతన పౌరహక్కుల శాసనం గురించి కాంగ్రెస్‌లో ఉన్న కారణాలు వారాంతా సంభాషణలు జరుపటానికి ఆలోచిస్తున్నారు

నీగ్రో ఉద్యమము యిప్పుడు ప్రతికూల ప్రోత్సాహంతో కూడి సమస్యగా ఉద్యమంగా రూపొందుతూంది

వర్ణవివక్షతతోకు చిహ్నమైనఅలబామా మిస్సిసిపీలలోని ప్రతిఘటనాన్ని ప్రదర్శనముల ద్వారా వ్యక్తీకరించాలని నీగ్రోల ఆశయము.

"నిన్నటి అరెస్టులు కాకి జిమ్ హిటాచిజమ్" అని రంగుజాతుల ప్రజా అభివృద్ధికై కృషిచేస్తున్న సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. బి క్లార్క్ అన్నారు

పరిశ్రమల మంత్రితో ప్రెస్ వర్కర్స్ యూనియన్ నాయకుల చర్చలు

హైదరాబాద్ జూను 1 (ఎ ఎన్ ఎస్)

ఆంధ్రప్రదేశ్ కేడీ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ముక్తదార్ మొహియుద్దీన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రెస్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ నిన్న రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్యకు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు

ఈ యూనియనును గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వీరాస్వామిపైన జరిగిన దారుణ దురుదేశముతో గావించి బడినందున దాని విచారించాలని యీ అభ్యర్థనలో పేర్కొన్నారు

నియోజకవర్గాల వారీగా నిధుల కేటాయింపు

క్రమవిరుద్ధమనినగరకార్పొరేషన్ ప్రభుత్వం స్పష్టీకరణ

హైదరాబాద్ జూను 1 (ఎ ఎన్ ఎస్)

హైదరాబాద్ కార్పొరేషన్‌లో నియోజక స్థానాల ప్రాతిపదికపై పనులను నిర్వహించటానికి కొన్నిచోట్ల నిధులు వినియోగించుట క్రమబద్ధ విధానము కాదని ప్రభుత్వం తీవ్రతరమైన అభ్యంతరాన్ని తెలిపింది ఈ విషయం ప్రభుత్వం దేనికి వర్తమానమునకూడ పంపిస్తూ కార్పొరేషన్‌కు నోటీసు జారీ చేశారు

ఈ విషయమై మునిసిపల్ పరిపాలనా శాఖ అరవై దినాలలో 124 జూలైలో పలువ జాయింట్ కమిషనరుకు పైనో సులో తెలిపారు

కార్పొరేషన్ పర్యవసత్యరమా చేశంలో గాని స్థాయీసంఘంలోగాని ఎట్టి తీర్మానము చేయకుండానే కాపిటల్ వర్క్స్‌కు సంబంధించిన కొన్ని పనులకు బడ్జెటు ఎసి మేటుపొమ్ము పెద్దమొత్తములలో కేటాయించబడింది ప్రత్యేక పనుల నిర్వహణకు పొమ్ములు కేటాయించగా మిగిలిన పొమ్ములు కౌన్సిలర్లు వారులలో పనులను చేయించుకోవటానికి నియోగించబడుతూంది

"పనులను చేయించే ప్రాంతాలకు ఎక్కువపొమ్ములు వినియోగించేటప్పుడు ఎక్కువ శ్రద్ధ తీసుకోవటం అవసరము" అని పై నోటీసులో తెలిపారు

నియోజక స్థానాలకిచ్చా పొమ్ములు నిర్ణయించటంలో యీ దిగువ అంశాలు ఉన్నాయి ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసిన ప్రాంతాలకు ఎక్కువ నిధులుగుతుంది నియోజక స్థానాలలో నిర్ణయించిన పనులు చిన్నవి గనుక ఒక సంవత్సరంలో పెద్ద పనులు చేయటానికి వీలుండదు ఒకవేళ పెద్ద పనిని ప్రారంభించినట్లు దీనిని సమాప్తి చేయటానికి రెండు లేక మూడు సంవత్సరాల వ్యవధిని గడువుగా నిర్ణయించాలి. ఇంజనీర్ కమిషనర్ అట్టి పనుల అవసరాత పాధాన్యతలు నిరూపించాలి ఇంజనీర్ యొక్క శాలములో వందలాది చిన్నపనులలో లగ్నమై వుంటుంది

మునిసిపల్ పొమ్ములు నియోజక స్థానాల ప్రాతిపదికపై పెట్టించేపథకాయమును హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చటము 1957లోని కాలం (ఎస్) సెక్షన్ 677కు అనుసరించి ఎందుకు నిలుపు చేయకూడదో తెలుపవలెనని కార్పొరేషనుకు ప్రభుత్వం నోటీసును జారీచేసింది

పారిస్ సమావేశానికి సన్నాహాలు

పారిస్ జూను 1 (పి టి ఐ)

ప్రపంచవ్యాప్తంగా కాలుష్యాలలోపల భారత సహాయం సంస్థ సమావేశం నెలకొల్పాలాయి ఐదు తేదీలలో జరగనున్నాయి పనులు జరుగుతున్నాయి

భారత తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరాల కార్యక్రమానికి కాము అందజేసే సహాయాన్ని ఈ సమావేశంలోనే పశ్చిమదేశాలు ప్రకటిస్తారు. భారత సహాయకసంస్థ పశ్చిమదేశాలయిన ఆస్ట్రేలియా బెల్జియమ్ కెనడా ఫ్రాన్సు జర్మనీ ఇటలీ, జపాను నెదర్లాండ్, బ్రిటను అమెరికాలు ఈ సమావేశానికి హాజరవుతారని భావిస్తున్నారు

వాషింగ్టనులో పరిశీలన దేశంగా పాల్గొన్న డెన్మార్క్ కూడా పారిస్ సమావేశానికి హాజరు కావచ్చునని భావిస్తున్నారు. అయితే డెన్మార్క్ ప్రతినిధి పాల్గొంటాయా మాత్రం ఇంకా తెలియరాలేదు

శ్రీ కె. వి. లీ వెస్టోను వాంగ్‌పాడు ఇక్కడకు రావచ్చు.

మెదక్ జిల్లాలో రైతులకు ఆయిల్ ఇంజన్లు పంపుసెట్లు సరఫరాకు ఆదేశం

మెదక్ జూన్ 2 (ఎ ఎన్ ఎస్)

మెదక్ జిలా పరిషత్ మొదటి రెండవ సాయీ సంఘాల సమావేశాలు మే 30 తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ పి ఎస్ శాస్త్రి అధ్యక్షతన జరిగాయి జిల్లా పరిషత్ అధ్యక్షుడు కాసిన ఎల్లుడు శ్రీ బాగారెడ్డి కూడా సమావేశాలకు హాజరైనారు

వ్యవసాయ పథకం క్రింద మార్చి 31 వ తేదీలోగా జరిగిన అభివృద్ధిని సమీక్షించుకోవటానికి సమావేశం పేట సంఘాయితి సమితి చేసిన కృషిని ప్రశంసించారు మొత్తం జిలాలో సంవత్సరంలోగా 6438 మణుగుల మేలిరకం విత్తనాలలో కామారెడ్డి పేట సమితి 4360 మణుగుల విత్తనాలను పంపకం చేసింది

కామారెడ్డి పేట సమితి జరిపిన కృషిలో పోటీపడి ముందుకు రావలసిందని కలెక్టర్ ఇతర సమితులకు ఉద్బోధించారు.

పుపోషణ రోడ్డు ఆరోగ్యం పారిశుద్ధ్య కార్యక్రమాలలో జరిగిన అభివృద్ధిని కూడా జిల్లా కలెక్టరు సమీక్షించారు రోడ్ల నిర్మాణ విషయంలో కూడా కామారెడ్డి పేట సమితి అగ్రస్థానం.

జిల్లా పరిషత్ ద్వితీయ సాయీ సంఘం సమావేశానికి శ్రీ శాస్త్రి అధ్యక్షతవహిస్తూ జిల్లాలో వ్యవసాయయంత్రాలు అవసరమైన రైతులకు సౌకర్యార్థం 6,000 యాపాయ విలువ మేరకు డీజిలు ఆయిల్ ఇంజన్లు, విద్యుచ్ఛక్తి సహాయంతో నడిచే 22 పంపు సెట్లు సరఫరా చేయవలసి దసి జిల్లా వ్యవసాయాధికారి ఆదేశించారు.

కొమ్మిరెడ్డి పథకపు ప్రధాన కాలువల నిర్మాణానికిగాను జిల్లా పరిషత్తు నిధుల నుండి పొమ్ముమ మంజూరు చేయాలని సర్కారువారికి విపారసు చేయటానికి పై స్థాయీ సంఘం ఆమోదించింది. ఈ పథకానికి ఇక్కడ్కడ్డాని నిర్మాణానికి కావలసిన వెలువ్యయమవుతుంది అయాప్రాంతాల ప్రజలు ఈ కాలుగువేలలో రెండువేలు రూపాయలమేరకు భరిసారు.

చిన్నతరహా నీటిపారుదల కార్యక్రమం పనుల ఒత్తిడిని తగ్గించుకోటానికి వీలుగా ప్రతిసమితికి ఆదనంగా ఒక్కొక్కచిన్న తరహా నీటిపారుదల పథకం ఓవర్ సీర్ చొప్పున మొత్తం ఆరుగురుపథకం ఓవర్ సీర్లను నియమించాలని ప్రభుత్వానికి సిఫారసు చేయుటకు కూడా యీ సంఘం అంగీకరించింది.

నీటిపారుదల పథకాలు. వర్షాధార వ్యవసాయం. పశుపోషణ విద్యుచ్ఛక్తి. ఆడవులు సహకార కార్యక్రమాలను కూడా స్థాయీ సంఘం సమీక్ష చేసింది.

సహకార సంస్థల కార్యకలాపాలు పశ్చిమ సద్దతిలో జరిగేటట్టు చూడవలసిందిగా సంగారెడ్డి మెదక్ సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ కుసూచించారు.

ఫ్రాన్స్‌లో అత్యవసర పరిస్థితి రద్దు

పారిస్, జూన్ 1 (రాయిటర్)

ఫ్రాన్సులో రెండేళ్ళుగా అమలులో ఉన్న అత్యవసర పరిస్థితి అధికారికంగా గత రాత్రి రద్దు అయింది.

రైల్వేల నిర్వహణలో సహకార పరపతి సంఘాలు

న్యూఢిల్లీ జూన్ 2

దేశంలో రైల్వేల అజమాయిషీలో ఉన్న సహకార పరపతి సంఘాల నిర్వహణలో కృషిమాలివృద్ధి కన్పించింది మొత్తం రైల్వేలశాఖ అంతటికీ కలిపి ప్రస్తుతం 26 సహకార పరపతి సంఘాలు పని చేస్తున్నాయి

1960-61లో వీటిలో సభ్యుల సంఖ్య 6,43,187 1961-62లో వీరి సంఖ్య 6,68,889 పెరిగింది రైల్వే పని వారిలో 54 శాతం వీటిలో సభ్యులుగా చేరారు. వీటి అప్పులంటలోకి పెద్దదే కలకత్తాలోని ఆగ్నేయ రైల్వే సహకార బ్యాంకు లిమిటెడ్ దీని నిర్వహణ మూలధనం రూ. 6 కోట్లకు మించి ఉన్నది

ఇటీవల సంవత్సరాలలో ఈసంఘాల వాటా మూలధనం నిర్వహణ మూలధనం గణనీయంగా పెరుగుతున్నట్లు కన్పించింది బాగా ఎక్కువ అయ్యాయి వీటి వాటా మూలధనం మొత్తం రూ. 448 లక్షల 1960-61 నుంచి దాదాపు రూ 511 లక్షలకు 1961-62 పెరిగింది, అదేవిధంగా ఒక్క సంవత్సరంలో 1960-61 నుంచి 1961-62 వరకు ఈ నిర్వహణ మూలధనం మొత్తం రూ. 8144 లక్షల నుంచి దాదాపు రూ 8,97 లక్షలకు సభ్యులు చేసిన డిపాజిట్ల విలువ దాదాపు రూ 1812 లక్షల నుంచి మొత్తం రూ 1660 లక్షలకూ పెరిగింది

ఈ సంఘాల నిర్వహణ మూలధనంలో అధికభాగం పత్యులు కాని ఇతరుల వద్ద నుంచి డిపాజిట్ రూపేణా సేకరించబడింది ఆ జాబితాలోని 20 సంఘాలలో పొదుపు డిపాజిట్ల విలువ రూ 4,88 కోట్లకు ఉన్నదని తెలుస్తున్నది ఈ రైల్వే పరపతి సంఘాలలో నిర్బంధ పొదుపు డిపాడిటేగాక ఫిక్సిడ్ డిపాజిట్ పేవింగ్స్ డిపాజిట్లు కూడా స్వీకరిస్తున్నారు

రోఖ్ బ్యాంకు నిల్వలు పత్యాలకు పెట్టుబడి పెట్టిన సొమ్ము ఇతర సెక్యూరిటీలలో మదుపుపెట్టింది కలుపుకొని ఈ సంఘాల ద్రవ్యవనరుల విలువ రూ. 268 లక్షల వరకు ఉన్నది 1961-62 ఈ సంఘాలికరవు లాభాలు రూ 87 లక్షలు మరో విశేషమేమంటే ఈ 23 సంఘాలకూ లాభాలనొందిన వీటిలో 12 సంఘాలు తమ ఉద్యోగులకు లోనన ఇచ్చాయి

వీటిలో కొన్ని సంఘాలు పత్యులు వారి పిల్లల కొరకు కొన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా ప్రారంభించాయి కొంకణ్‌లోని కేంద్ర రైల్వే ఉద్యోగుల సహకార బ్యాంక్ లిమిటెడ్ వచ్చిన లాభాలతో మంచి కొంత సొమ్ము కేరు పరచి వాల్టు పత్యేక నిధులను ఏర్పాటు చేసింది. అవసరంలో ఉన్న సభ్యులు మామూలు అప్పులు పుచ్చుకొన్న తర్వాత కూడా డబ్బు ఇచ్చింది తీరని వందల్యాలలో పడ్డి లేకుండా అప్పు ఇవ్వడానికి ఈనిధులను వినియోగించడం జరుగుతోంది ఇంతేకాక ఈ నిధుల రైల్వే ఉద్యోగులలో క్షయవ్యాధి గ్రస్తులైన వారికి గ్రాంటు ఇవ్వడానికి పత్యుల పిల్లలకు పాంకేతిక వృత్తి శిక్షణ నిమిత్తం స్కాలర్ షిప్పులు ఇవ్వడానికి వినియోగిస్తున్నారు. 1962-63లో ఇలా 60 స్కాలర్ షిప్పులు ఇచ్చారు.

రైల్వేలలో ఇటువంటి సహకార పరపతి సంఘాల ఏర్పాటుకూడా బాటి అభివృద్ధికి ప్రోత్సాహం కల్పించే నిమిత్తం రైల్వేలోర్డు అనేక పదుపాయాలను కల్పించింది.

మాస్కోలో భారతీయ ఛాయాచిత్ర ప్రదర్శనం

మాస్కో జూను 1 (రాయిటర్)

ఇండియాలోని భారతీయ రాష్ట్రపతి శ్రీ బి కే నెహ్రూ మాస్కోలోని "మైత్రీ భవనం"లో నిన్న భారతీయ ఛాయాచిత్రాల ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ ఈ ప్రదర్శనం ఇండియా-సోవియట్ మైత్రిని ఇంకాసదృఢతరం చేయగలదన్నారని సోవియట్ వార్తాసంస్థ టాస్ తెలియజేసింది.

ఈ ప్రదర్శనం మాస్కో ప్రజలలో అమితోత్సాహాన్ని రేకెత్తించింది

సోవియట్ ఇండియా సాంస్కృతిక స్నేహసంబంధాల సంఘం కార్యదర్శి పత్యుడు యేవ్ జెని సెలిషేవ్ ప్రదర్శనాన్ని గురించి మాటాడుతూ ఛాయాచిత్రకళారంగం ఇది కొత్తగా మాతన పరిశోధన పాటిదన్నారు

ప్రదర్శన రెండు వారాలపాటు సాగుతుంది.

ఉత్తర ఇండియాకు మిడుతల ప్రమాదం

న్యూఢిల్లీ జూను 31

సింధ్ రాజస్థాన్ పాకిస్తాన్ సరిహద్దులోని ఇతర ప్రాంతాలకూ ఉత్తర భారతానికి మిడుతల ప్రమాదం సంభవించే మాచీలున్నవని లండన్‌లోని మిడుతల నిర్మూలన కేంద్రం ప్రకటించినది ఏప్రిల్ మాసంలో పాకిస్తాన్‌లోని 1.5 గ్రామాలలో మిడుతలున్నట్టు వార్తలు వచ్చినవి ఏప్రిల్‌లో భారత దేశంలో మిడుతలు లేవు

సంయుక్త విజ్ఞప్తిపై చర్చలకు పాథెట్ లావో సుముఖత

జార్స్ మైదానంలో కాల్పులు కొనసాగుతున్న పరిస్థితి

వియన్‌టైన్, జూన్ 3 (ఎ పి)

జార్స్ మైదానంలో పరిస్థితి క్షీణించినట్టు విస్మృతి వార్తలు పేర్కొంటున్నాయి లావోస్ సమస్యా పరిష్కారానికి సంప్రతింపులకు అంగీకరించి వలసినదిగా పాథెట్ లావో పక్షాన్ని అంగీకరించ వలసి యవ్వాల్సి వస్తుందని సమావేశం ప్రతినిధులు పాథెట్ లావో వర్గం వారి ప్రధాన కేంద్రమైన ఖాంగ్ ఖే వెళ్ళాలని యోచిస్తున్నారు.

తటస్థ వర్గం పాథెట్ లావో వరం మధ్య సంఘర్షణల పరంపరగా జార్ మైదానంలో తీవ్ర పరిస్థితి ఏర్పడినదని ఈ పరిస్థితిని అరికట్టడానికి తక్షణ చర్యలు అవసరమని దౌత్య పరాలవారు పేర్కొన్నారు

పాథెట్ లావో గాయకులతో చర్చలు జరిపే నిమిత్తం విట్టిన్. సోవియెట్ రాయబారులు కాని లేదా ఈ ఉభయ రాయబారి కార్యాలయాలకులయాలకు రెండు దినాలు అధికారులు కాని తక్షణం ఖాంగ్ ఖే వెళ్ళాలని అవర్గాలవారు తెలుపుతున్నారు

సంయుక్త విజ్ఞప్తి

లావోస్‌లో యుద్ధ విరమణకు తక్షణం చర్చలు ప్రారంభించ వలసినదిగా బ్రిటన్ సోవియట్ యునియన్‌ల సంయుక్త విజ్ఞప్తిని పాథెట్ లావో వాయకులు పూర్తిగా నిస్పృహరించి కాము సూచించిన మరుక్షణమే చర్చలు జరగాలన్న మొండి వైఖరిని విడవాడలేదు ఇదే మరుక్షణ ప్రధాని ప్రెస్ సౌవన్నఫౌమా అభిప్రాయపడుతోంది

కాల్పులు కొనసాగుతున్న పరిస్థితి

మైదాన ప్రాంతంలో పదునగా మూడవరోజు నిన్నకూడా కాల్పులు కొనసాగుతున్నవని తటస్థవర్గం కంట్రోలు అయిన ముదాంగ్ ఫాన్‌లో అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ బృందం పేర్కొనింది

జార్స్ మైదానం ఆగ్నేయ ప్రాంతంలో ఫొనిక్ శాలమాసాం ప్రదేశం ఉదయం 7 నుండి 10 గంటలమధ్య తిరిగి మధ్యాహ్నం 3 గంటలనుండి 4 గంటలవరకు కాల్పులు సాగినట్టు కంట్రోల్ కమిషన్ బృందం రేడియో వార్త పేర్కొంటున్నది.

కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో వర్గం దళాలు తటస్థ వర్గం పాథెట్ లావో గత రెండు రోజులుగా వెనకకు తగ్గుతున్నవని ప్రధాని సౌవన్నఫౌమా కార్యాలయం పేర్కొనింది

సంయుక్త విజ్ఞప్తికి పాథెట్ లావో పక్షం నిరాకరణ

లావోస్ సమస్యా పరిష్కారానికి తక్షణం చర్చలు ప్రారంభించ వలసినదిగా బ్రిటన్ సోవియట్ యునియన్‌ల సంయుక్త విజ్ఞప్తిని కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో వర్గం పరోక్షంగా నిరాకరించింది

పాథెట్ లావో పక్షానికి చెందిన ఖాంగ్ ఖే రేడియో ప్రకటన కెనిపా సమావేశం సభ్యులతో మాతన విజ్ఞప్తిని తొలిపారిగా ప్రస్తావించింది బ్రిటన్ సోవియెట్ యూనియన్‌ల సంయుక్త విజ్ఞప్తిని పాథెట్ లావో వర్గం వాయకుడు ప్రిన్స్ సౌవన్నఫౌమా గత గురువారంనాడు అందచేయడం జరిగింది

పాథెట్ లావో వర్గం లావోస్‌లో శాంతిని కాపాడుతున్నదని ఆ రేడియో ప్రకటన పేర్కొంటూ మితవాద వర్గాన్ని తటస్థ వర్గాన్ని అమెరికాను నిందించింది

గురుద్వార ప్రబంధక కమిటీ అధ్యక్షుని ప్రకటన

అమృతసర్ జూన్ 1 (పి టి ఐ)

సంత్ ఫతేసింగ్ తమ వలపైరోజుల అజ్ఞాతవాసం నుండి ఈ నేల రెండవ తేదీన బయటకు రాగలరని శిరోమణి గురుద్వారా ప్రబంధక కమిటీ అధ్యక్షుడు సూత్దనసింగ్ తెలియజేశారు,

ఒక ప్రత్యేక దూతద్వారా పై సమాచార తనకు తెలియ జేశారుబడినట్టు సంత్ చనుసింగ్ పత్రి విలేఖరులతో మాటాడుతు అన్నారు

సంత్ ఫతేసింగ్ ఏప్రిల్ 28 వ తేదీ నాడు అమృతసర్‌ను డి అజ్ఞాతవాసంలోకి వెళ్ళిపోయారు

నేడే శ్రీ మనూభాయిషా ప్రాగ్ రాక

ప్రాగ్ జూను 1 (ఎ ఎఫ్ పి)

భారత అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయిషా పాంగెరి నుండి అదివారంనాడు ఇక్కడికి వస్తారు సోమవారంనాడు ఆయన రష్యాతో మరో పంచవర్ష వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేయడానికి సోవియట్ యూనియను వెడతారు.

ప్రాగ్‌లో ఆయన చెకోస్లొవేకియా విదేశ వాణిజ్యమంత్రి శ్రీ ఫ్రాంటిసెక్ మహోత్తోను విదేశాంగమంత్రి శ్రీ వాక్లావ్ డేడ్‌లోను చర్చలు జరుపుతారు ఇండియా చెకోస్లొవేకియాలమధ్య వాణిజ్య ఒడంబడిక గడువు ఇటీవలే పూర్తయింది కనుక త్వరలోనే మరో మూడేళ్ళ వాణిజ్య ఒడంబడిక కుదుర్చుకోవాలని చెక్ ప్రతినిధి వర్గం ఒకటి త్వరలోనే ఇండియా వెడుతుంది.

క్షుద్బాధానివారణోద్యమ ప్రగతి సమీక్ష

లండన్ జూన్ 3

ఆకలిమంచి విముక్తి ఉద్యమం కృషిని సమీక్షించేందుకు ఏర్పడిన జూలై 30 నుండి ఆగస్టు 5 వరకూ హోమర్ హిల్ హాల్ సెంటర్‌లోనూ ఆక్స్ ఫర్డ్‌లోని రెజెట్స్ పార్క్ కాలేజీలోనూ సమావేశాలు జరుగుతుంది. "కర్షకులూ-వ్యవసాయ నిరక్షరులూ" అనే అంశముపై రచయితలు ఆర్థికవేత్తలు కార్యకర్తల సంగంతో ప్రసంగాలు మరుగుతుంది సమావేశం

ఆకలిమంచి విముక్తి ఉద్యమమును బ్రిటన్‌లో కిందటిసంవత్సరం ఎడింబరో ప్రభుత్వం ప్రారంభించారు. ఇప్పుడు 78 జాతీయ సంఘాలు ఈ ఉద్యమంలో పనిచేస్తున్నవి.

బ్రిటన్‌లో కథక్ నృత్య ప్రదర్శనలు

లండన్ జూను, 3

అసియా సంగీతమండలి ఆధ్వర్యాన బ్రిటనులో కథక్ నృత్యములను ప్రదర్శించడానికి దమయంతి జోషి ఇంకా అయిదుగురు భారతీయ కళాకారులు లండనకు వెళ్ళారు నేపాల్ రాయబారి కార్యాలయంలో మొదటి ప్రదర్శన మే 30వ జరిగినది ఎంతెరుపు పేజీలు వర్ కామన్‌వెల్త్ సెంటింగ్ కాలేజీ కూడా ప్రదర్శనను చూచిన ప్రముఖులలో ఉన్నారు.

లండనులోని కామన్‌వెల్త్ ఇన్స్టిట్యూట్ కొత్త భవనంలో కూడా జోషి మూడుప్రదర్శనలు ఇస్తారు ఆతవనంలో సినిమా ప్రదర్శన కాలంలో జరిగే మొదటి నృత్యప్రదర్శనలు ఇవే అవుతవి.

కుమారి జోషి బృందం బరోపా దేశాలలో పర్యటించడం ఇదే మొదటి సారి అనీ ఆసియా సంగీత మండలి వ్యవస్థాపకుడు శ్రీ యన్ దేవ అంగాడే చెప్పారు లండనులో ప్రదర్శనల తరువాత ఈ నృత్య కళాకారులు బ్రిటను అంతటా పర్యటించి ప్రదర్శనలు చేస్తారు.

భారతీయ యూనివర్సిటీలకు బ్రిటిష్ అధ్యాపకులు

లండన్ జూన్ 3

కిందటి సంవత్సరం కాము సంకల్పించిన పథకం ప్రకారం ఇద్దరు బ్రిటిష్ అధ్యాపకులను రాయల్ సొసైటీ లివర్ హాల్మ్ ధర్మసంస్థ ప్రకటించినది ఈ నియామకాలు సహకార ఆచార్య ఆర్. డి హాల్డ్, ఎస్. ఆర్. ఎస్ మధ్యాను విశ్వవిద్యాలయంలో 1963 అక్టోబరు నుంచి 1964 మార్చి వరకూ అరాన్ కెమిస్ట్రీలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తారు పాచ్ ఎస్ బిస్వాస్ ఎస్. ఆర్. ఎస్. కలకత్తా విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విజిటింగు ప్రొఫెసర్‌గా పనిచేస్తారు.

ఆగ్నేయ ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధికి ఇండియా సహాయం

న్యూఢిల్లీ జూన్ 3 (పి.టి.ఐ)

దక్షిణ ఆగ్నేయాసియా రాజ్యాల సహకార ఆర్థికాభివృద్ధికిగాను కొలంబో పథకం క్రింద భారత దేశం 1.2 కోట్ల విలువగల సాంకేతిక సహాయం అందజేసింది.

1950 లో ఈ పథకం ఆరంభమైన తాటనుండి వివిధ శిక్షణా సంస్థలలో రెండు వేలకు పైగా స్థానాలను 17 రాజ్యాలకు ఇండియా అభివృద్ధి పరచింది బర్మా సింహళం ఇండోనేషియా, లావోస్, మలయా మాల్దీవ్ దీవులు వ్యాప్తాన్ నేపాల్ న్యూజిలాండ్, ఉత్తర బోర్నియో, పాకిస్తాన్ ఫిలిప్పయిన్స్ సింగపూర్, థాయిలాండ్, వియత్నామ్ ఆస్ట్రేలియా, జపాన్ దేశాలు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నాయి.

కొలంబో పథక సభ్యరాజ్యాల అభ్యర్థులకు 1961-62 సంవత్సరంలో నే భారత శిక్షణాసంస్థలలో 289 స్థానాలను అభివృద్ధి పరచటమైంది.

ఈ ప్రాంతంలోని దేశాలన్నిటిలోకి సాంకేతిక సహాయాన్ని ఎక్కువగా అందజేసినది ఇండియానే.

సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, సమాజాభివృద్ధి సహకారం స

నగరంలో మొహరం ఉత్సవ వేడుకలు

5 లక్షల మంది హిందూ ముస్లిం పౌరులతో సహా గవర్నర్ దంపతుల సందర్శన

హైదరాబాద్, జూన్ 3 (ఎ. యస్. యస్.)

అయిదు లక్షలకు పైగా హిందువులు ముస్లిములు ఇరాన్ అనేక మజాలు వారు నేడు రాజధాని నగరంలో మొహర్రం ఉత్సవంలో పాల్గొన్నారు.

నగరంలోని వివిధ ప్రాంతాలనుండి "అలమ్‌లు" (పీర్లు) పురానాపూల్ చాదర్ ఘాట్ వద్ద ఉన్న ఊరేగింపు రూపంలో మీసుకు మూసీ నదిలో నిమజ్జనం చేశారు.

అన్నిటిలో "బీబీఅలం" ఊరేగింపు బ్రహ్మాండంగా జరిగింది. ఈ "అలం" ఊరేగింపు పడుగుపై యాకూత్‌పురా నుండి మధ్యాహ్నం ఒంటిగంటకు బయలుదేరింది. వేలాది జనం అలం వెంట పడిచారు.

బీబీ అలంముందు అర డజను ఒంటెలు కొన్ని ఏనుగులు గుర్రాలు నడిచాయి. గొలుసులతోను (చక్రచక్రాలు) విన్యాసాలతో ఎదలుబాదు కొంటూ తత్పలితంగా కలుగుతున్న గాయాల్ని సైతం లెక్కచేయక జాతీయ కార్యక్రమాలు - స్త్రీలు - పురుషులు అలంను అనుసరించారు.

హైదరాబాదు నగరంలోని ఇరానీలు పంత పర్యంతంగా చేరి అలం వెంట నడిచారు.

బీబీ అలం మీద జమాచెరువు పంచ్ మొహల్లా వార్తిమిబార్ గుల్జారీ హౌజ్ పంజేషాహ్ మీదుగా పాయంత్రం 4-15 గంటల వరకూ పురానాపూల్ చేరి చేరుకున్నది.

నిజాం రాజకు అలం నిరీక్షణ

పురానాపూల్ వద్ద నిజాం, ఆయన కుటుంబ సభ్యులు రాజకోసం అలం సాయంత్రం 6 గంటల వరకూ ఎదురు చూడవలసివచ్చింది. నిజాం ఆయన కుటుంబసభ్యులు వచ్చి "దట్టీలు" కట్టిన తరువాత అక్కడే ఒక "మజ్లిస్" (సమావేశం) జరిగింది.

రాష్ట్ర గవర్నర్ శ్రీ నగేష్ ఆయన పత్నిమణి శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్ వారి కుటుంబ సభ్యులు కూడా ముసిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం భవనంలో రెండుగంటల పాటు కూర్చుండి మొహర్రం ఊరేగింపు సంరంభాన్ని తిలకించారు

గవర్నర్ పజాన "దట్టీ" సమర్పణ

గవర్నర్ పజాన బీబీఅలంకు "దట్టీ" సమర్పించారు. శోకసంతప్తులైన స్త్రీ పురుష బృందాలు ఎదలుబాదు కొంటూ ఉండగా గవర్నర్ కూడా కొంత సేపు చూశారు.

చాదర్ ఘాట్ బ్రిడ్జికి చేరుకోవడానికి మొత్తం పదు మైళ్ళు నడవ వలసి వచ్చింది

సికింద్రాబాదులో కూడా అలం ఊరేగింపులు జరిగాయి. హుసేనీ పాగర్ సమీపంలోని కర్బలా మైదానంలో అలమ్‌ల నిమజ్జనం జరిగింది

ఉభయనగరాల్లోనూ పోలీసు బందోబస్తులు ఎప్పటి లాగే చేశారు. మొహర్రం పండుగ ప్రశాంతంగా గడిచింది.

